16 పేజీలు అణా: స్థాపితం 1930 R. No. M. 3152

జమీన్ రైతు

—సంపాదకుడు నెల్లూరు వెంకటాామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 1—11—40. | సంచిక 44

ఈ వారంలో—
1. నెల్లూరు ముచ్చట్లు.
2. యుద్ధ డైరీ.
3. యుద్ధ పురాణం.
4. కిస్సాయిపద్ధతి పోవాలి.
5. అవీ- ఇవీ -
6. వ్యాఖ్యలు.
7. హితోక్తులు.

వెంకటగిరి గలాటా!

వెంకటగిరి తాలూకాలో ఎస్టేటుకు రైతులకు తిరుగా కంచెల విషయంలో తకరర్లుప్రారంభమ య్యేట్టు కనుపడుచున్నది—

1931 సం॥లో రైతులు రంగా కమిటీ విచారణలో పాల్గొన్నారనీ శప్టంబరు 8, 9 తేదులలో సభలు జరుపుకోలేతే 144 సెక్షన్ ప్రయోగించారు.

గ్రామ సంఘాలు పెట్టుకొని చట్టబద్ధమైన ఆందోళన ప్రారంభించాలని రైతులు ప్రయత్నించగా రైతులపశువులను కంచెలకుపోకుండా బిగించారు 1931 అక్టోబరు ఆఖరున.

అది మొదలు సంఘర్షణలు బయలుదేరి కంచె పుల్లరులు మెండటలేవనీ, రామరాను పెరిగి నేడు భరింపరాకున్నవనీ, తగ్గించమనీ రైతులు చెప్పకున్నారు. ఎన్నో రాజీలుజరిగి చివరకు భిగ్నమైనవి.

పుల్లరులు భరించలేమనీ తగ్గించనియడల యీ కంచలు అక్కరలేదనీ ఇతరచోట్ల మేపుకుంటామని రైతులుచెప్పగా పశువులు గ్రామాలువదలిపోనివ్వకుండా నిర్బంధించడం, దారిన పోనిచ్చారని రామరాజులపల్లె రైటింగుకేసు ఎన్నో తీవ్ర సంఘటనలు జరిగినవి. రైతులు పశువులు తేనకు తేలు దొడ్డికిపెట్టారు. రైతులు రు 2000 ల వరకు బందెపీజు చెల్లించారు.

ప్రతిగ్రామానికి పోలీసు ఔట్ పోస్టు పెట్టడం ప్రత్యేకంగా ఒక డి. వై. యస్. పీని సంఘణను చేయుడం గోవిందురెడ్డి లాఠీ చార్జీమున్నగు నవిజరుగడం పాఠకులకు జ్ఞప్తిలో ఉన్నవిషయాలే.

ఈసందర్భంలో కటికనేని కల్యాణరావు, వెంట్రామారావు, రామానాయుడు గార్లమీద రైతులను కంచెపుల్లర్లు కట్టకుండా తే శా రని జామీనుకేసు పెట్టారు.

ఈపోరాటం 1931 నవంబరు మొదలు 1932 జూలైవరకు సాగింది. అప్పటికి ప్రభుత్వం యుద్ధం గ్రహించి యూరోపియన్ జిల్లా; అధికార్లను చేసి రైతులకు జమీందారుకు రా జీ చే య మన్నారు.

జిల్లాకలెక్టరు మాస్టరుమెన్ గారు చాలా దూరం శ్రమపడి రాజీచేశారు. రైతులు తమకేమీ లాభంలేక పోయినా అధికార్ల యిష్టప్రకారం రాజీ చేసుకున్నారు.

ఏ ఏ గ్రామకంచ ఆయా గ్రామానికిచ్చేట్టున్నా, పోటా పోటీలేకుండా అంతకుముందున్న

> వెనుక కలెక్టరువారు జేసిన రాజీ ప్రకారం ఏ గ్రామకంచె ఆ గ్రామానికి అదే మొత్తాలకు యివ్వకుండా వేలం పాటలు బెట్టడం హెచ్చుపాట బెట్టినవారికి ఇవ్వడం వగైరా అక్రమ పద్ధతులు అముల్లో బెడుతున్నారు-

కంచె పుల్లరికంటే హెచ్చించకుండా ఉండేటున్నా, అంతకుముందు చెల్లిస్తున్న యిన్కం టాక్సు, కాశీవిశ్వనాథుని పేరమున్నగు అక్రమ సెస్సులు వసూలు పరచకుండా ఉండేట్టున్నా, మొదలైన షరత్తులతో రాజీపడ్డారు. కాని దర్మిల్లా కొండలు కోనలు రిజర్వు చెయ్యాలన్న సందర్భంవద్ద ఎస్టేటు వారికి రైతులకు రాజీకుదరకున్నప్పటికి పాలెంకోట రైటింగ్ కేసు అనంతరం ఆ పేచీలేకుండా ఎస్టేటువారు గూడా కామ్ గా పోతుండిరి. దర్మిల్లా చిన్న చిన్న విషయాల్లోను, మేకల పుల్లరి సందర్భం వగైరాలలోను ఎస్టేటు వారెన్ని దుండగాలు చేసినా బలవంతులతో పోరాడలేక రైతులు తలవంచుకొని పోతుండిరి.

ఇట్లుండగా యిప్పుడు అసలుకే మోసం వచ్చింది. ఏగ్రామకంచె ఆగ్రామానికి పాత కంచెరేటుతోనే గ్రామ సముదాయానికి యిచ్చే పద్ధతిని మాని 19 షరత్తులతో యాలం నోటీసులు ప్రకటించి 20-10-40 నుండి 6-11-40 వరకు కంచెలు వేలంవేస్తూ, ఎవరు హెచ్చు పాటపెడితే వారికి తెగడిసి యిచ్చే పద్ధతిమీద వేలం వేస్తున్నారు.

ఇదిచాలా అక్రమం, అన్యాయ్యం. ఆనాటి ఆచారానికి 1932 సం॥ రాజీకి యిదిచాలా వ్యతిరేకం. ఈ పద్ధతి సాగిన ఏపరాయి గ్రామస్థులకైనా యివ్వడం ఆ పరాయివాడు యీ గ్రామస్తులకు యివ్వకపోతే పశువులు చావడం ఏర్పడుతుంది. దీనితో కంచెల మొత్తాలు పెరగడం, దర్మిపాదిలి మాదిరి ఒక స్వార్థపరుడు 10 గ్రామాల కంచెలుకొని తానులాభపడి గ్రామస్థులను పీడించడం జరుగుతుంది.

కాబట్టి దీన్నిగూర్చి రైతులంతా ఏకమై జిల్లాకలెక్టరువద్దకు రాయబారం వెడలి తగుకర్తవ్యం నిర్ణయించుకోవలసియుంది.

కావున నెల్లూరుజిల్లా జమీన్ రైతుసంఘము వారు నిర్ణయించుతేదికి అన్నిగ్రామాల రైతులు సమావేశమై కార్యక్రమం నిర్ణయింతురని కోరడమైనది.

—జిల్లాజమీన్ రైతు సంఘాధ్యక్షుడు.

——

ఈదూరు నారాబత్తుని చావు

ఈదూరు నారాబత్తుని చావును గూర్చిన విచారణ పూర్తిచేసి డిస్ట్రిక్ట్‌కలెక్టరువారు జిల్లా కలెక్టరువారికి రిపోర్టు పంపినారట. వివరాలు యేమీ తెలియులేదు.

తూపిలి కామమ్మఇంట్లో పోయిన చోరీని గూర్చి ఆమె జిల్లాకలెక్టరుకు పెట్టిన పిటీషను డిస్ట్రిక్టకలెక్టరువారికి విచారణనిమిత్తం వచ్చియున్నదనీ, వారు తే 11 దికి పైన విచారింతురనీ తెలుస్తున్నది.

ఈ నారాబత్తుని చావు విషయంలో తూపిలి కామమ్మ యింట్లోపోయిన చోరీవిషయంలో, పోలీసులుచేసిన అక్రమాలను గూర్చి డిపార్టుమెంటల్ గా విచారించమనీ తే 31—10—40 దీన ఈశ్వరరెడ్డిగారు జిల్లా మేజిస్ట్రేటు కొక పిటీషన్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇదే పిటీషన్ గవర్నమెంటుకు, ఐ. జి. కి గూడ పెట్టనున్నట్లు తెలుస్తున్నది.

——

—మావిలేకరి.

విను వినకపో

నీవు ఆరోగ్య వంతుడుగా ఉండాలంటే 15 రోజులకొక పర్యాయం క్షౌరము చేసుకోవలెను.

◆

దినానికి మూడుపూటలు స్నానము చేయవలెను.

◆

రోజుకు 5 పర్యాయములు దంతధావనం చేసుకోవలెను.

◆

మాసానికొక పర్యాయం వస్యం వేయవలెను.

◆

మూడు మాసాలకొక పర్యాయం విరేచనానికి తీసుకోవలెను.

◆

6 మాసాల కొకపర్యాయం వమనానికి మందు తీసుకొనవలెను.

◆

మూడురోజుల కొకపర్యాయం స్త్రీ సంభోగము చేయవచ్చును. మరియూ ఋతుభేదాలబట్టి మార్పుఅవసరం.

◆

భోజనానంతరం 100 అడుగులునడిచినతర్వాత తాంబూలంవేసుకొని ఎడమప్రక్క శయనించవలెను.

◆

ఈ విధంగా నడుచుకొంటే వైద్యునితో పనే లేదన్నారు పెద్దలు.

◆

తేలు, పామువిషములకు ఆరు వర్ణగింజలరొత్తు మొవ్వాయి ఆవుపేరిలో కలిపిఇచ్చిన వమనుగును.

—యన్. వి. శాస్త్రి.

——

పొదలకూరు

ఖూనీ-

ముద్దాయి అనిచెప్పబడే పాలిచర్ల వెంకురెడ్డి ఆసుపత్రిలోఉన్నాడు. ప్రాణభయంలేదు. ఇతనికి ఇదివరకు ఒకకేసులో 1½ నెలశిక్ష, మరొకకేసులో రు 20 లు జుల్మానా విధించబడియున్నదట.

అయ్యగారిపాళెంలో కాల్చివయిండ్లు ఆయిదేనని తెలుస్తున్నది. తలారి ఎద్దులు రెండు కాలినవట. (చావలేదు)

సబ్ యిన్స్పెక్టరువారి చెప్పులు, కర్రకోడు, ధోరటోపి, మునసబ్ యింట్లో కాలిపోయినవట.

22 తేది మొదట పోలీసులు అయ్యగారిపాళెం పోయ్యేటప్పుడు తుపాకులు, కత్తులుగాని తుడకు చేడీలుగాని తీసుకపోలేదట.

—మావిలేకరి.

——

యుద్ధపురాణం ★

గ్రీసుపై ఇటలీ దండయాత్ర — గ్రీసుకు బ్రిటను సహాయం — బల్గేరియావైఖరి — రష్యా, టర్కీల మూకీభావం — నియంతల గుసగుసలు, దాని అంతరార్థం — చైనా — జపాను యుద్ధసమాప్తి?— బర్మారోడ్డుమీద బాంబులు — చైనాసైనికుల తీవ్రపోరాటం — జపానుకు మెక్సికో యుద్ధసామగ్రి సప్లయిజేయదు — అమెరికా కార్మికుల వైఖరి — అమెరికాలో నాజీ చర్యలు — రుమేనియా రాజుకు నిలుచుటకు నీడ లేదా ?—

గ్రీసుపై ఇటలీదండయాత్ర:

ఈవారంలో ముఖ్యమైనవార్త. ఇటలీ గ్రీసుదేశంపై కత్తిగట్టి దాడిసల్పడం. ఈ రంగంలో యుద్ధవ్యూహాలు ఎట్లానడుస్తవో, దానిమీద ఈ రెండవప్రపంచ యుద్ధఫలితాలు ఆధారపడివుంటవనడంలో ఎంతమాత్రం అతిశయోక్తిలేదు.

3 గంటలు అంత్యసందేశపు గడువు ఆఖరై పోగానే సోమవారం ఉదయాన ఇటలీసేనలు ఆల్బేనియాలోనుండి గ్రీసు సరిహద్దుల్లోకి ప్రవేసించినవి. యుద్ధం ప్రారంభమైనది. పాలోనికా మీదకు రావలెనని ఇటలీసైన్యాధికారులు సంకల్పించి యున్నారట. ఏథన్సునుమీదిదాడిలో 50 మంది హతులైరి, పందమంది గాయపడినారు. కార్యాచరణ వానికాయుద్ధం ప్రారంభమైనదని తెలుస్తున్నది.

గ్రీసుకు బ్రిటనుసహాయం:

నిస్సహాయ గ్రీసుదేశం బ్రిటనుదేశాన్ని సహాయంకోసం ఆర్థించింది.

బ్రిటనుకు ఇప్పట్లో చాలాచిక్కులున్నవి. ఇంగ్లండు మీద జర్మను విమానాలదాడి నాపడానికి ఎల్లప్పుడు సంసిద్ధంగా గొప్ప ప్రవీణులైన వైమానికులను ఇంగ్లండులో వుంచవలసివస్తున్నది. ఈజిప్టులో ఇటలీదాడి సెదురొక్కడానికి, సూయజు వైపున కాపుకాయడానికి, ఇదివరకే చాలా సైన్యం అక్కడ కేంద్రీకరింపబడినది.

ఈపరిస్థితుల్లో వెంటనే అత్యధికమైన ఆంగ్ల సైనిక సహాయం గ్రీసుపొందడం కష్టం. కాని చర్చిలు ప్రధాని గ్రీసు నియంత మెటక్సానుకు బంపిన సందేశానుసారం, వీలైనంతవరకు సర్వవిధాలా బ్రిటను తోడ్పడుతుంది. గ్రీసుయొక్క వైమానికశక్తి చిన్నదైనను. తీసివేయదగినదికాదు. దానికి ఆంగ్లవైమానికశక్తి తోడుగావస్తే, శత్రుదాడిని జయప్రదంగా ఎదుర్కొనటానికి సాధ్యం కావచ్చు. ఆదీకాక ఆంగ్ల నావికాబలం కూడా గ్రీసుకు తోడ్పాటుగావస్తున్నది.

బల్గేరియా వైఖరి:

గ్రీసుమీద ఇటలీ దండు వెడలిరాగానే బల్గేరియాకు భయం కల్గింది. జర్మనీ ఇటలీల మహా నియంతల దెబ్బల బల్గేరియా తాటస్థ్యవైఖరినే స్పష్టంగా అవలంబించి వుంటుందని బల్గేరియారాజు బోరిను బహిరంగ ప్రకటన గావించాడు.

రష్యా, టర్కీల మూకీభావం:

బల్గేరియా భయకంపితురాలైందంటే ఆశ్చర్యమేమున్నది? తనకు దోబ్రూజా ప్రాంతం రుమేనియా పద్దనుండి యిప్పించిన జర్మనీ ఇటలీ నియంతలపట్ల తాను కృతజ్ఞత జూపవలసిన అవసరం గూడా బల్గేరియాకువున్నది. అట్లేచేసింది. కూడా:

ఇప్పుడు గ్రీసువిషయంలో పరోపకారార్థం, బల్గేరియా కయ్యానికి కాలుదువ్వడం అసహజం. ఎందుకంటే తన ప్రక్కనున్న బలవంతులు టర్కీ, రష్యాలు మూకీభావం వహించియున్నారు.

రష్యాతో స్నేహాన్ని ఎక్కువగా పెంపొందించుకొనడానికి బ్రిటను తపతపపడుతున్నదని లండన్ వార్తలు తెల్పుచున్నవి.

నియంతల గుసగుసలు దానిఅంతరార్థం:

హిట్లరు ఫ్రాంకోతో, పెటైనుతో, ముసోలినీతో, వేర్వేరుగా సంప్రతించినాడు. దీనికి కారణం ఏమైయుండవచ్చును?

ఫ్రెంచిదేశాన్ని జర్మనీకొరక్కు ననుసరించి ఇంగ్లండుకు విరుద్ధంగా సంపూర్ణంగా ఎదురుత్రిప్పడానికి పెటైను నిరాకరించి వుంటాడు. కనక పిటైను సహాయం ఎంతవరకు వస్తుంది అని నిశ్చయించుకో డానికి ప్రత్యేకంగా హిట్లరు ఆయనతో సంప్రతించినాడు. యుద్ధసైనికులకు పీటైను ఇచ్చిన సందేశాన్నిబట్టిచూస్తే, హిట్లరుఫ్రెంచి ప్రభుత్వంపట్ల ఔదార్యాన్ని ప్రకటించినట్లు పీటైను ఆభిప్రాయపడినాడని తెలుస్తున్నది. అనగా కేవలం జర్మనీకి పాదాక్రాంతమైన కీలుబొమ్మగా ఫ్రెంచిదేశాన్ని నడిపించక, పరిస్థితులనుబట్టి ముందువెనుక లాలోచించుకుని, హిట్లరు కొంత సెసిలీకి ఫ్రెంచి ప్రభుత్వానికి కల్గించి యుంచవచ్చును. ఫ్రెంచి ప్రభుత్వాన్ని జర్మనీ యుద్ధంలో సంపూర్ణంగా పాల్గొనమని హిట్లరు బలవంతపెట్టడు కాబోలు! కానిఫ్రెంచి మిలిటరీ నావికాబలాన్ని జర్మనీ ఉపయోగానికి వదిలేస్తే ఫ్రెంచిప్రభుత్వం విచినుండి పారిను నగరానికి వచ్చి యథాపూర్వంగా వుండవచ్చునని హిట్లరు హామీ యిచ్చివుంటాడు.

*

స్పెయినుదేశపు నియంతయగు ఫ్రాంకోతో ఇంతవరకే హిట్లరు సంప్రతించినాడు. దానిఫలితం మున్ముందుగాని తెలియదు. బ్రిటనుదేశంగూడా సర్ పామువియలుహోయగారి ద్వారా స్పెయినును తమపక్షానికి లాగడానికి లేదా తాటస్థంగా వుంచడానికి ప్రయత్నంచేస్తున్నట్లే కన్పిస్తున్నది. లేకపోతే ఇంతదూరం మీనమేషాలు లెక్కించవలసిన అగత్యం స్పెయినుకేమివచ్చింది!

*

ముసోలిసీ, హిట్లరు లిరువురు వెంటనే గ్రీసులో, మధ్యప్రాచ్యంలో ఏమేమి యుద్ధసన్నాహాలు జేయవలెను ఆదేసంగతులు సంప్రతించుకోడానికి కల్సుకునివుంటారు.

చైనా - జపాను యుద్ధసమాప్తి?

మధ్య ప్రాచ్యరంగంనుండి దూర ప్రాచ్యరంగానికి వస్తాము.

విచిత్రమైన వార్త ఒకటి వాల్టురోఅలక్రింద ప్రకటితమైనది.

జపానులోని జర్మనీరాయబారి వాన్ ట్రౌటు మన్ ద్వారా చైనాకు - జపానుకుమధ్య సంధి సమాధానం కుదుర్చడానికి జర్మనీ ప్రయత్నం చేస్తున్నదట.

ఉత్తరచైనాలో ఈనాడే జపానుకు కొంత ప్రాంతం స్వాధీనమైయున్నది. వారి ఆజమాయిషీ క్రింద ఒక చైనాప్రభుత్వముకూడా అక్కడ ఏర్పడియున్నది. ఇక మధ్యచైనా, దక్షిణచైనాలలోకి జొరబడిపోవడం సాధ్యంకాని పనియని జపాను తెలిసికొన్నట్లున్నది.

కనక ఉత్తరచైనాలో జపానుస్వాధీనంలో వుండే ప్రాంతం బోలికి చైనా సర్వసేనానియాంగుకేషేకుకారకాపోతే, మధ్యచైనాలో పోరాటం జపాన్ ఆపివేసి, సైన్యాలను వెనకకు మళ్లించుకొని పోతుంది. ఈపరస్తుమీద సంధి సమాధానం జపాను చైనాలకు కుదుర్చవలెనని హిట్లరు తలంపు.

జపాను ఇప్పుడు తూర్పుఆసియాలో ఇండోచైనా, డచ్చిదీవులను కబళించవలెనని ఆశపడివున్నది. హిట్లరుకాసంగతి తెలుసుకనక చైనాతో పోట్లాట మాన్పించి జపానుసైనిక నావికాశక్తులను తూర్పుఆసియాలో సమీకరణంచేయించి ఆంగ్ల నావికాశక్తికి పనిగల్గిస్తే. మధ్యప్రాచ్యరంగంలో గ్రీసువద్ద, ఈజిప్టువద్ద జర్మనీ, ఇటలీల కార్యం కొంత సులభమౌతుందేమోనని హిట్లరు ఆలోచన.

ఇదేసమయంలో జపాను రష్యాతో తాత్కాలికంగా తగాదాబొత్తుగామానుకుని సమాధానపడవలెనగి ఆలోచిస్తున్నదని వార్తలువస్తున్నవి. చైనాకు రష్యా పూర్తిసహాయం చేస్తున్నదనీ, చేస్తుందనీ తెలిసికూడా జపాను రష్యాతోసమాధాన పడడానికి అంగీకరించడానికి కారణం ఏమైయుంటుందిరా?

బహుశా హిట్లరుయొక్క తలంపుకు జపాను అనుకూలంగా ప్రవర్తించే వుద్దేశ్యం కలిగియుండవచ్చును.

కాని చైనాఅందుకు ఇప్పట్లో అంగీకరిస్తుందా అని అనుమానం.

బ్రిటను, అమెరికాదేశాలు ధనరూపంగానూ, యుద్ధసామగ్రి రూపంగానూ చైనాకు చాలా సహాయం చేస్తున్నవి. జపానును సంతృప్తి పఱచే ప్రయత్నం వృథాయని వారికి తెలిపిపోయింది. అమెరికా బ్రిటను లనయండనుండి, రష్యాపల్ల తాను మద్దతు పొందుతూవుండే స్థితిలో చైనాకు జపానుతో సమాధాన పడవలసిన ఆవశ్యకత ఏమి వున్నది?

బర్మారోడ్డుమీద బాంబులు:

పైగా బర్మారోడ్డును క్రిమను తెరువనే తెరచింది. ఆరోడ్డుమీగ జపాను బాంబులు వేస్తున్నది

చైనా సైనికుల తీవ్రపోరాటం.

చైనా సైనికులు తీవ్రపోరాటం సల్పి జపాను స్వాధీనంలోవున్న పట్టణాలను కొన్నిటిని తిరిగి పశంచేసుకుంటున్నారు. అతిధైర్య సాహసాలతో పోరాడుచున్నారు.

కనక చైనా ఎంతమాత్రం జపానులో రాజీ పడడానికి యిష్టపడదని స్పష్టంగా చెప్పవచ్చును రష్యా, జపానులు ఒకవైపు త్రిప్పి జేస్తేతప్ప ఆటువంటి పరిస్థితి ఊహా ప్రపంచంలోనైనా అసంభవం అని అనుకోవచ్చు.

జపానుకు మెక్సికో యుద్ధసామగ్రి సప్లయి చేయదు:

యుద్ధపరికరాలను వేటినీ జపానుకు పంపకూడదని మెక్సికో ప్రభుత్వం తీర్మానించియున్నది.

నియంతల పెదురొక్కే ఆశల అమెరికా సంయుక్త ప్రయత్నంలో ఇదొక ముఖ్య సంఘటన యని అమెరికాపత్రికలు దీనిని పేర్కొంటున్నవి.

అమెరికా అధ్యక్షప్రచారం:

నవంబరు 5 వ తేదీన జరుగబోవు అమెరికా అధ్యక్ష ఎన్నికలకై రెండుపార్టీలవారు తీవ్ర ప్రచారం గావిస్తున్నారు.

రెండుపార్టీలవారు యుద్ధసన్నాహానికి నముఖులే.

కాని రూజువెల్టు బ్రిటనుకు పడిపడిగా, వెంటకుంటనే సహాయపడాలె అనే అభిప్రాయం గలవాడు. సమర్థుడైనపటిపాలకుడనిపేరుబడినవాడు. అమెరికాను ఉద్ధరించగలవాడితడు అనే అభిప్రాయం అమెరికాలో ఏకోవిధాన ప్రాకిపోయింది. రూజువెల్టు మళ్లీఅధ్యక్షుడైతే తప్పకుండా అమెరికా యుద్ధంలో దిగిపోతుందనే అభిప్రాయం అమెరికాలో ప్రబలిపోయినది.

అదునో అక్కడే మనకుండే ప్రమాదం అని విల్కీ ప్రచారం చేస్తున్నాడు. రూజువెల్టును ఎన్నుకున్నారంటే, యుద్ధంలో దిగినారన్న మాటే సుమా, జాగ్రత్త! అని విల్కీ హెచ్చరిక చేస్తున్నాడు.

చివరికి రూజువెల్టుగెలుపునిశ్చయమనే లోకం విశ్వసిస్తున్నది.

అమెరికా కార్మికులవైఖరి:

అమెరికాలో రెండు గొప్ప కార్మిక సంస్థలున్నవి. అందులో ఒకదానికి లీవిస్ నాయకుడు ఈయనగారికి రూజువెల్టు అంటే గిట్టదు. విల్కీ గారిపక్షపాత ప్రచారం ప్రారంభించివాడు. రూజువెల్టు గెలిస్తే, కార్మిక సంస్థయొక్క నాయకత్వానికి తిలోదకాలు వదిలేస్తానని లీవిస్ కాబ్డీ కేశాడు.

కాని లీవిస్‌గారి పలుకుబడివల్ల రూజువెల్టుగారికి ఎట్టమైపోయే ఓట్లసంఖ్య చాలాతక్కువని, లీవిస్ తిరుగుబాటువల్ల, రూజువెల్టు గెల్పుకు ఆటంకం ఏర్పడదనీ అమెరికా పత్రికారచయితలు కొందరు వ్రాస్తున్నారు.

అమెరికాలో నాజీచర్యలు:

జర్మనీ, ఇటలీ రాయబారి కార్యాలయాల వారి మద్దతుతో నాజీకుట్రలు కొన్ని అమెరికాలో జరుగుతున్నట్లు అమెరికా ప్రభుత్వం, డైసు కమిటీ విచారణవల్ల తెలుసుకున్నది. ప్రభుత్వానికి తెలిసిన విషయాలన్నీ ఇప్పుడే బహిరంగపఱిచితే బాగుండదనిన్నీ, పెందలకడనే జర్మనీ, ఇటలీ రాయబారి కార్యాలయాలవారు తత్సంబంధమైన తమ చర్యలను ఇంతటితో ఆపుచేస్తే మంచిదని అమెరికా ప్రభుత్వ శాఖవారు తెలియచేసినారు

రుమేనియారాజుకు నిలువ నీడలేదా?

రుమేనియా రాజు కెరోలు స్పెయినులో తల దాచుకుంటే, అక్కడనుంచి అయినను పంపించి వేయమని స్పెయిన్ ప్రభుత్వాన్ని రుమేనియా ప్రభుత్వం కోరింది. ఆయన భార్య, తమ్ముడి కొలుకు ఆస్తిపాస్తులను రుమేనియా ప్రభుత్వం స్వాహాచేస్తామని సంకల్పించియున్నదట.

ఇదేమన్యాయం? దీన్ని కొంతవీలైనా మన్యవర్తిగావచ్చి చక్కచేయకూడదా అని కెరోలు రాజు అమెరికా అధ్యక్షునికి విన్నవించుకున్నాడు.

బిస్సాయి పద్ధతి పోవాలి

కొండజాతులవారి కష్టాలు.

ఆవాగరికత మూర్తీభవించి, పేదరికం, దారిద్ర్యం, అజ్ఞానం తాండనిస్తోంది. ఒక పూట యినా కడుపునిండా తిండిదొరకదు. కట్టుకోటానికి ½ గజం గుడ్డకైనా కోమకోలేదు. నివసించేది మహారణ్యంలో. ఘోరఅడవి మృగాల మధ్య. ఎటుచూచినా కొండలే. ఆడుగుదాటితే మనిషి అగుపడడు!

ఎండ, వానలనుండి తలదాచుకొనుటకు వీలులేని పూరిగుడిసెలు, చలికి చావనలపించే గాని, కప్పుకొనుట కుండదు. వారిది వ్యవసాయ వృత్తి. కొండలమధ్య లోయల్లో రాళ్లమధ్య స్థలంకాస్త బాగుచేసుకొని జొన్న, కొర్ర, చోళ్లు, కందులు మొదలయిన ధాన్యం పండిస్తారు. ఇవన్నీ వర్షాధారపు పంటలే. కురిసీ కురవని రెండు దినాలే తడివుంటుంది. నీరునిలువ చేసేందుకు అనకాశాలున్నా కట్టలు కట్టించేదిక్కెవరో దీన్ని "పోడు" వ్యవసాయమంటారు. పండించిన మరుచటి సంవత్సరం ఆస్థలంసాగుకు పనికిరాదు. మామిడి, పనసతోటలు పాడవుతుంటాయి.

ఆహారము.

అడవి మృగాలనుచంపి, పచ్చి మాంసమునే భుజిస్తారు. పాలసపిండి చోళ్లు జావకాచి తాగుతారు. చెంచుగడ్డలు తిని జీవిస్తారు.

దాదాపు అన్నిపంటలలో పులిచీమలను బ్రతికినవాటినేవేస్తారు. దీనివల్ల పదార్థము పులుపెక్కువఅవుతుందట. ఇది చింతపండుకు బదులుగా వాడ్తారు.

ఆచార వ్యవహారాలు.

వీరిలో బాల్యవివాహములు కూడవున్నవి. పెండ్లికాలమప్పుడు దేవునిదగ్గర చుట్టాలందరు పిన్న పెద్దలతోసహా కూడతారు. "పాండ్య" (పండితుడు) గారినిపిలుస్తారు. పిండి, కూరగాయలు, పండ్లు పాండ్యకిస్తారు. అందరు కలసి యిష్టసారాయి త్రాగి తందనాలువేస్తారు. వధువు మెడకు వారతో ఒకయేరును కట్టుతారు. అదే తాళి.

విడాకులు పద్ధతివుంది. యీ సమయమప్పుడు కూడా పైప్రకారంతంతు జరగాల్సిందే. స్త్రీకి స్వాతంత్ర్యముంది. ఆమె యిష్టమొచ్చినరీతిగ ప్రవర్తించుకోవచ్చు.

వేషం.

బయటి ప్రదేశాలలో యుండే ప్రజలు తప్ప కొండలలోయుండే ప్రజలుబట్టలుకట్టరు. పురుషులు కౌపీనం ధరిస్తారు. స్త్రీలు దిగువలపు (సంతలకు) వచ్చేటప్పుడుమాత్రం ఆడుగు మెడల్వుగల్గిన పీలికను మొలకు చుట్టుకుంటారు. కొందరు స్త్రీలు గోచీపెట్టారు. అంతకుతప్ప మరేమీ యుండదు.

క్షౌరం చేయించుకోరు. వెండ్రుకలు దువ్వుకొనరు. నూనె పూసుకోరు. వుంటేగా! అన్నిటికీ వీరదరిద్రమే మూలకారణం.

వారిబట్టలు వారే నుడుకపెట్టి వుతుక్కుంటారు. స్త్రీలు పురుషులున్నల్లపుఆకులతో చుట్టిన చుట్టలు త్రాగుతారు. ప్రతి దినమూ యిప్పసారా నిండా త్రాగేస్తారు.

బిస్సాయిలు.

పైసర్గికంగా కల్గిన ఈబాధలే కాకుండా బిస్సాయిల యిక్కట్లు వేయిరెట్లు ఎక్కువ

ఒక్కొక్క ముఠాకు ఒక "బిస్సాయి" వుంటాడు. ప్రభుత్వానికి 50, 100 రూపాయలు చెల్లిస్తారు. ఆభాగ్యానికే లక్షలమంది గిరిజనులపై వారికి నిరంకుశాధికారము యిచ్చింది ప్రభుత్వం. వీరు గిరిజనుల్నిపెట్టే బాధలు ఎన్నిని వర్ణించాలి.

పన్నులు.

ధాన్యరూపంగా యిమ్ముకోవాలి. పండించే పంటలన్నిటిలో భాగం చెల్లింపుకోవాలె. కూరగాయలు పండ్లు ఫలాదులు కుటుంబాన్నిపట్టి ప్రతివారు 3, 4 రూపాయలు యివ్వాల్సిందే. యీ విధంగా యివ్వడం అయినపై గిరిజనులకున్న గారపు మాచనట.

వెట్టిచాకిరి.

ఈ పద్ధతి అంతటావుంది. కాని యింతఘోరమా? మానవులను ఆట వస్తువులుగనూ కొరముట్లగానూ, బలిఇస్తారు. కేవలం అనీతి, అమానుష ప్రవర్తన.

ప్రతియింటివారు బిస్సాయికి వెట్టిచాకిరిచచ్చి పట్లు చేయాల్సిందే. వారిష్టమొచ్చినట్లు చేయించుకుంటారు. నుస్తీగాయుండి చాకిరి చెయకపోతే జరిమానా వేస్తారు. చెల్లించకపోతే కొట్టారు. బిస్సాయియింటికితీసుకపోయికట్టివేస్తారు. 3, 4 దినాలవరకూ ఆన్నంపెట్టరు. హింసిస్తారు. ఆపైన యింటిదగ్గరవున్న జీవాలనూ, అవికాపుంచె చెంబు, కంచం మొదలయిన పాత్రసామానులను జరిమానాలోనికి చెల్లువేస్తారు.

అడవులు: అనాదినుండి వున్న హక్కులన్ని లాగేశారు. పాయిలోనికి పుల్లగాని, యింటికి వాసంగాని తెచ్చుకోటానికి వీల్లేదు. నల్లమల అటవీగిరిజనుల బాధలను మరిపిస్తవి.

పెరట్లోని కట్టెలు తెచ్చుకున్నా కేసే కొమ్మలు, ఆకులు తాకరాదు. రెండురోజులలో రాలిపాయ్యే ఆకులకుకూడా లైసెన్సట.

పైడైన సేరంజరిగితే గార్డులువస్తారు. వారిష్టమొచ్చినట్లు జరిమానా వేస్తారు. ఆప్పుడే వసూలు చేస్తారు. దగ్గర డబ్బులేకపోతే ఏ మేకనో తెగనమ్మి చెల్లించాలి. రశీదులుండవు. యీడబ్బు ఎవరికి చెల్లేది తెలియదు. అటవీ వుద్యోగస్థులు "బిస్సాయిలో" సమానంగా అధికారం ప్రజలపై చలాయిస్తారు. ఎరురాడితే చచ్చారన్నమాటే. పిడుగుపడినట్టే హుంకరించి మీదపడి చావమోదుతారు.

చిల్లర ఫలసాయము.

తేనె, చింతపండు, కరక్కాయలు, నిప్పపూవు కొండచీపుర్లు, అడ్డాకులు, జామపండ్లు, విమ్మపండ్లు, పనస, మామిడిఫలాలు వారింజ మొదలగు చిలువగల ఫలసాయం అడవులలో దొరుకుతుంది. కాని ఏంలాభం? పీటిలో ఒక దాన్నైనా నోట్లో వేసుకొనే అధికారంలేదు. రక్తాన్ని అభివృద్ధిచేసి, బలాన్నిచ్చే రకరకాల పండు ఫలాదులు; చుట్టూవున్నా నోట నీరూరుతున్నా, గుటుక్కలేసుకుంటూ, వూరుకోవలసిందే? ప్రాణాలను త్యజించి ముట్టుకోవలసిందే సుమా! తేనెనించా మక్కకూడా వృధా చేయకుండా "బిస్సాయ్" యింటికి చేర్చాలి. తినే ఫలాదులను, అన్నానికివాడే పదార్థములను ఏరోజుకారోజు బిస్సాయికి రవాణా కావాలి. మిగిలినవి సంతలో అమ్ముకుంటారు. అష్టకష్టానుపడి దచ్చి చెడి అడవుల్లో, కొళ్లలో పోగుచేసి అడిగినంతే బిస్సాయికిచ్చి మిగిలినది అమ్ముకోవాలంటే "గేటు" లైసెన్సు చెల్లించుకోవాలి. లేకుంటే అమ్మేదానికి వీల్లేదు.

బిస్సాయి గ్రామం.

తాను నివసించే గ్రామంఅంతా వానికొక్కడే. పురజనులంతా వానికి ఎల్లప్పుడు ఏకోబిక చాకిరి చేస్తుండాలి. జమీందార్లకు కాసా, జమాన్లు ఉన్నట్లుగా బిస్సాయిలకు గ్రామస్థులు వడమకోవాలి.

ఆగ్రామస్థులు నిరుసగా పంతులు పెట్టుకొని గుంపులుగుంపులుగా బయలుదేరి ముఠాలపైకెళ్లి ధాన్యం, కూరగాయలు, ఆస్థి వసూలుచేస్తారు. వసూలు చేసినదాంట్లో సగం బిస్సాయికిచ్చి మిగతా సగం గ్రామస్థులు పంచుకుంటారు. యిదీ తంతు. ప్రతిదినము యేకోవొకటి వసూలు చేస్తుంటారు. వున్నదేదో యిమ్ముకొవాల్సిందే.

దళ.

పైరులను పందులు, జింకలు, మొదలైనఅడవి మృగాలు, తిని పాడుచేయుట నిశ్చయమును. అట్టి మృగాలను చంపుటకు గిరిజనులకు హక్కుంది గాని, ఆ చంపిన మృగాన్ని, "బిస్సాయి" దొరకిచ్చికేయాలి. మృగాలు రాకుండావుంచేందుకు వాటిని భయపెట్టుటకు ఒక వస్తువుతో పెద్ద శబ్దము వచ్చేలాగు చేస్తారు. ఆశబ్దము బిస్సాయివిని ఒక మృగాన్ని కాల్చారని వూహించుకుంటాడు. వెంటనే దాన్ని తెచ్చుటకు నౌకరను పంపుతాడు. మృగాన్ని కాల్చలేదు అని యదార్థ పరిస్థితులు చెప్పినా వినుకోరు, క్షమించరు. ఘోర బాధ్యాసాలు వేసి యింటిలో యున్న పశువులను, మేకలను బిస్సా యింటికి తెరలించుతారు.

నగదు శిస్తులు.

'వస్తురూపంగా ముట్టుచున్నది చాలక నేమో' యీమధ్య డబ్బులు ఆక్రమంగా ప్రతిగ్రామంలో వసూలుచేయడం మొదలుపెట్టారు. నారే! ఇచ్చిన శిస్తుకు రశీదివ్వారుగా! ఆదీలేదు డబ్బులు యివ్వకపోతే చెదిరింపులు, తన్నులు. యిచ్చి రశీదులడిగితే విసరు. జవాబుచెప్పరు. రసీదు లేవప్పుడు. వారవారగమా వసూల ప్రకారమొచ్చే బిస్సాయిసౌకర్యము తులమో, ఫలమోఇచ్చి తృప్తిపెట్టుచుండాలి.

ఈ ఆక్రమ పన్నులు పదిపార్లు యిమ్మంటే 12, 15 మైళ్ల దూరం నడచిపోయి పోస్టాఫీసులో డబ్బుకట్టివస్తారు. యిం కృష్ణాంతము కాలు. ప్రజల ఆసహాయస్థితి గమనించడానికి బిస్సాయి యిష్టమొచ్చినట్లు ప్రవర్తించుకోవాలి వారియిష్టమున్నా లేకపోయినా.

ఆస్తులలో బిస్సాయికిభాగం.

ప్రతిఒక్క యింటిలో వారి ఆస్థిపాస్తులలో "బిస్సాయి"కాతనికి భాగముందట. యిదీ వ్యాయం. బలవంతంగా పైవా బాక్కుం టారు. కైతులకు దిక్కేదీ? చూస్తూ వూరుకోవాల్సిందే!

స్త్రీలను చెరబట్టుట.

కైతులను వింతగ పీడించి, పిల్చినా ఆక్రూర బిస్సాయిలకు తృప్తితీరటంలేదు. ఎన్నలు పైనా, ఎవర్నైనా అందమైన స్త్రీగాని యవ్వనంలోవున్న పడుచుగాని, కనుపడితే యీ కిరాతకుల వలలో పడాల్సిందే. బలవంతంగాపైనా ఎత్తుకపోయి మృగాల్లాగా హింసపెట్టారు. పేటన్నింటికీ మూలకారణం, యీ'బిస్సాయి'వ్యవస్థయే. ఇదివెంటనే వశింపని కైతులకుసౌఖ్యంలేదు ఈసామాజిక పరిస్థితులవలన వినటానికి వీల్లేని ఆక్రమచర్యలు వూహకుమించిన భయప్రవృత్తులు చెలరేగుతున్నవి.

తొలుత పామ్రాజ్యవాదులు, ఆక్కడొక్కడా లోబడకయుండు జమీందారులను లోబరుచుకొనేందుకు, కొండజాతు లందరికినీ ముఠాలుగట్టి వారితో పితూరీలు చేపడీసినవారట. ఒక్కొక్క ముఠాకు ఒక్కొక్క నేవాధిపతి. ఆతడే సర్వాధికారి.

ముఠాలతని దార్ఢ్యవ్యవస్థ వాటివ్యవస్థని మరపిస్తోంది. ఆవ్యాయాలకంతేలేదు. ఇన్ని ఇక్కట్లు పడుతూ, పశువులకంటె హీనంగా మానవనాలకు లోనై బానిసలై, పేదరికంలో ఆల్లాడుతూ దరిద్రజీవితం గడిపేకంటె వీటిని కాళ్ళతంగా పోగొట్టుకొనేందుకు సౌఖ్యజీవనం, స్వాతంత్ర్యం, సమత్వం, అన్నివిధాల, అభివృద్ధినీ, విశ్వకల్యాణాన్నిగోరి కైతుకూలీరాజ్యంకొరకూ, ఆప్రయత్నంలో ప్రాణాలొడ్డుట శ్రేయస్కరం గదా?

ఎన్ని చెప్పుకున్నా, ఎంతో మొరపెట్టుకున్నా పరిపాలనలో మార్పులసుపడుట లేదు. జీవితం నానాటికి దుర్భరమౌతున్నది.

—చేగిరెడ్డి బాలిరెడ్డి,
కార్యదర్శి, ఆం.రా.కైతుసంఘం.

తూర్పుదేశాల యుద్ధ సప్లయి సమావేశం

—X—

వైస్రాయిగారి ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ నగరంలో తూర్పు దేశాల యుద్ధసప్లయి సమావేశం అక్టోబరు 25 వ తారీకు ఉదయాన ప్రారంభమైనది—

వైస్రాయిగారు ప్రారంభోపన్యాసాన్ని గావిస్తూ, ఈవిధంగా ప్రసంగించినారు:— పూర్వపు సామ్రాజ్యాలు అంతర్గతమైన కొన్ని విరోధకారణములవల్ల వశించిపోయినవి. బ్రిటిషు కామన్వెల్తు అటువంటిదికాదు. ఇందులోని వివిధ జాతుల ప్రజలు కలసి స్వాతంత్ర్యము లోకకల్యాణం అనే మాత్రములందు స్నేహమైన విశ్వాసం గలిగి ఒండొరులకు సహాయ భూతంగావుండి, ఆభివృద్ధి పొందగోరేవారు. ఈ ప్రయత్నంవల్ల సుదూరపు దక్షిణాది, తూర్పునవున్న సామ్రాజ్యదేశాలు, సామ్రాజ్యమంతటియొక్క రక్షణభారాన్ని వహించవలసి వస్తున్నది. చేయదగిన సహాయాన్ని జ్వరిగా చేయడం ప్రస్తుతం మనముఖ్య కర్తవ్యమై యున్నది.

చర్చిలు ప్రధాని సందేశం

"తూర్పుదేశాల సమావేశం చరిత్మాత్మకమైన సంఘటన భవిష్యత్తులో విజయానంతరం నిర్మాణంగాబోయే మానవ ప్రపంచిన వ్యవస్థకు యీ సమావేశం ప్రాతిపదికయగల నేను భావిస్తున్నాను.

దేశరక్షణ చట్టం క్రింద నిర్బంధ పరంపర-

పత్రికలపై, ముద్రాయంత్రాలపై నిర్బంధములు — ఇంటర్నమెంటులో నుండి తప్పించుకున్నవారి ఆస్తులపై వారంట్లు — ఆయుధాలు, మందు గుండు సామగ్రి వినియోగం మీద ఆంక్ష — గాంధిజీప్రకటన - 'హరిజన' పత్రిక ఆపుదల —

ముద్రాయంత్రాలపై నిర్బంధములు

భారతదేశ నిరక్షణ, ఔన్నత్య, ప్రజా శాంతి రక్షణ యుద్ధసన్నాహాలు, జయ ప్రదంగా సాగడం మొదలైన పనులలోనుం కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్రీయ ప్రభుత్వాలుగాని, ముద్రాపకులకు, ప్రకాశకులకు ఈక్రింది ఆజ్ఞలు తెలియపరుస్తున్నారు.

(ఎ) పైన తెల్పిన అంశాలకు సంబంధించిన విషయాలను డాక్యుమెంట్లలోగాని పత్రికలలోగాని, ప్రకటించడానికి ముందుగా వాటిని ఆజ్ఞలలో నూచించిన అధికారికి పరిశీలన కోసరం అందచేయాలె.

(బి) పై అంశాలకు సంబంధించిన పత్రికలను పైవిషయాలకు సంబంధించిన భాగాల ప్రకటనను రాష్ట్రీయ కేంద్ర ప్రభుత్వాలు నిషేధించవచ్చును. ఏముద్రాయంత్రాన్ని ప్రయోగించకుండా ఆగిశక్తవచ్చును.

★

దేశరక్షణ చట్టంలో క్రొత్తగా వైస్రాయిచే ప్రకటింపబడిన రూల్సు ప్రకారం ముద్రాలయ అధికారిమీద ఇంటర్నమెంటులోవున్న వారిని గురించి నూతనముగా కొన్ని నిర్బంధంలు విధించబడినవి—

యుద్ధకార్య నిర్వాహణానికి ఏవిధమైన అడ్డుగల్గించే వార్తలుగాని, సభాపనరాలుగాని, ప్రచురించబడకూడదని దేశరక్షణ రూలు 41 (బి) క్లాను 1 వ సబ్ సెక్షన్ ప్రకారం ఉత్తర్వు చేయబడినది—

★

ఆస్తులపై వారంట్లు.

ఇంటర్నమెంటులో వున్నవారు కన్వీనర్ కుండా పారిపోతే వారిఆస్తిపైకివారంటు వారి అరెస్టువారంటుసే మేజిస్ట్రేటుయొక్క అనుమతితో తీసుక వెళ్లవచ్చును. ఈమాట క్రొత్తగా చేర్చబడినది.

★

ఆయుధాలపై ఆంక్ష.

ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్ చట్టానికింద తయారుచేయబడిన మందుగుండు సామగ్రి ఆయుధాలు పీటి వినియోగాన్ని గురించిగూడ కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని, అవసరమైతే నిషేధాజ్ఞను జారీచేయవచ్చు.

★

గాంధీజీ ప్రకటన హరిజన ఆపుదల

మహాత్మాగాంధీగారు యీ క్రింది ప్రకటన గావించారు.

మే 18 దీవాడు హరిజనపత్రికా సంపాదకునికి పూనా జిల్లామేజిస్ట్రేటుగారు ఒక ఉత్తర్వును పంపాను. అందులో "ముద్రా యంత్రాలపై కంట్రోలు గల్గిన చీఫ్ ఆఫ్ట్రెజరుగారి అనుజ్ఞలేనిదే వినోబాభావే సత్యాగ్రహాన్ని గురించిన్నీ, దానికి సంబంధించు ఇతర విషయాలను గురించిన్నీ పత్రికలలో ప్రకటించరాదు. అట్లా ప్రకటించిన ఎడల డిఫెన్సుఆక్టులో 38 వ రూలుక్రింద చర్య తీసుకోబడును." అని వుండినది.

ఆవిషయాన్ని గురించి నాకు వైస్రాయికి జాబులు జవాబులు జనుగుమన్నవి. నేను ఇంకా త్వరలో ఏదోఒక నిర్ణయానికి రాకుండిన ప్రజలకు ధనవ్యయమగును. ఇప్పటివరకూ నావివ్చిన జవాబులను పరిశీలిస్తే హరిజన్, హరిజన్ బంధు, హరిజనసేవక్ అను పత్రికలను తాత్కాలికంగా నిల్పువలచేయుటకన్నా గత్యంతరముకన్పడలేదు.

సత్యాగ్రహాన్ని గురించి నేను ప్రకటించబోయే ప్రతి వాక్యాన్ని నేను ప్రెస్ ఆఫ్ట్రెజరు అనుమతితో చేయాలంటే నాకు స్వేచ్ఛ అసేదిలేకపోతుంది. నాకు ప్రభుత్వమువారిచ్చింది బకసలహా. అంతేగాని నేను అనోటీనుకు బద్ధుడనై వుండవలసిన అవసరంలేదు. అయితే అనోటీనును తిరస్కరిస్తే కలిగే ఫలితాలుకూడ ఆందులో తెల్పబడివున్నాయ.

నేను పైన చెప్పిన మూడుపత్రికలున్నూ అన్ని పార్టీలకు సంబంధించినవి. వాటియొక్క సంపాదకత్వాన్ని ప్రభుత్వపు ముద్రాలయశాఖ్యకు అనే సంకల్పనుండి ఎట్లు జరిపించగలను? ముద్రాలయ స్వాతంత్ర్యము అనునది ఒక అమూల్యమయిన హక్కు. దానికిన్ని సత్యాగ్రహానికిన్ని సంబంధం లేదు. ప్రభుత్వం వినోబాభావేను అరెస్టుచేయడంతోనే వారియొక్క ఉద్దేశ్యాలను సృష్టపరిచింది. అయన అరెస్టుపై నే నేలాటి నింప్లయింటు చేయను. డిఫెన్సుఆక్టును తిరస్కరించుట వలన కల్గిన అడ్డులేని ఫలితమేఅది. కాని ముద్రాలయ స్వాతంత్ర్యము అనేది వేరేవిషయము.

నేను పాఠకులకు ఈ 3 పత్రికలను అందివేయలేవందుకు దుఃఖించుచున్నాను.

వేసా పత్రికలను తాత్కాలికంగా నిల్పివేసేది, అసలేనిల్పివేసేది త్వరలోనే ప్రకటిస్తాను.

రాజాజీ విజ్ఞప్తి.

ప్రతియువకుడు, యువతి, తప్పకకాంగ్రెసులో బధ్యత్వం పొందవలెనని, మనజాతీయ ప్రతిజ్ఞను తర్వాతా నిరూపించవలెనని రాజాజీ ప్రకటిస్తున్నాడు.

అఖిలపక్ష సమావేశం.

ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనను అంతరింపచేయుటకై అన్నిపార్టీలవారు సమావేశమై సమాలోచించుకొనవలెనని శ్రీ అనీగారు సూచిస్తున్నారు.

భూమిలో రైతుహక్కు

చెన్నపురి హైకోర్టుతీర్పు.

మలబారు టెనెన్సీచట్టం 20వ సెక్షన్ వర్తిస్తుందా, వర్తించదా అనేసమస్య ఒకకేసు విచారణలో వచ్చింది.

కేసు వివరాలు:

1927 మే నే 31 దీన భూస్వామి, రైతుకంటి 12 ఏండ్లకు భూమిపై రైతు అనుభవానికిహక్కు పుండేటట్లు అగ్రిమెంటు వ్రాసుకున్నారు. ఆ భూమిమీదనుండి రాళ్లను క్వారీలోతీసుకపోగూడదని అందులో ఒకపరతు. అట్లా తీసుక పోతే, 12 ఏండ్ల గడువు వర్తించదు. వెంటనే రైతును దాని అనుభవాన్నుండి భూస్వామి తొలగించ గలదు.

1934 ఫిబ్రవరి నే 2 దీన రైతు రాళ్లను క్వారీలో తీసుకపోయినాడు.

కనక రైతు భూమినుండి వెళ్లిపోవలెనని భూస్వామి కోర్టులో అర్జీ పెట్టినాడు.

మొదట డిస్ట్రిక్టు మున్సిఫ్ గారు భూస్వామికి అనుకూలంగా డిక్రీయిచ్చారు. తర్వాత సబ్‌జడ్జీగారు రైతుకనుకూలంగా డిక్రీయిస్తూ, మలబారు టెనెన్సీచట్టపు 20వ సెక్షన్ ప్రకారం రైతు రక్షణ పొందుతున్నాడని తీర్పు జెప్పినారు. దానిమీద హైకోర్టులో అప్పీలు వెళ్లింది. ఆ వ్యాయమూర్తులుగూడా వ్యాయం రైతుపక్షాన్నే వున్నదనీ, మలబారు టెనెన్సీఆక్టు అమల్లోకి రాక పూర్వపు అగ్రిమెంట్లకు గూడ ఆక్టు వర్తిస్తుందనీ, భూమిమీద రాళ్లు క్వారీలో వెలిసినంతమాత్రాన, భూమి అంతగా ఏమి చెడిపోయిందని రుజువుకాలేదుగనుక, రైతే చట్టప్రకారం 20వ సెక్షన్ యొక్క రక్షణ పొందుతున్నాడని తీర్పు జెప్పినారు.

తిరుపతి ఎస్టేటు ప్రభుత్వం తీసుకుంటుంది.

తిరుపతిఎస్టేటు గ్రామాలు ప్రభుత్వము స్వాధీన పెట్టుకొని రైతువారీ పద్ధతి ప్రవేశపెడతారన్న విషయము. రైతులకోటికి పరమానందకరముగా నుంది-

కాని ఎస్టేటుద్యోగులు కొందరు తమ ఉద్యోగాలు పోతాయే దేమోడా అన్న దుగ్ధతో కొందరు రైతులచేత ఏవో మహజర్లు తయారు చేయుస్తున్నట్లు తెలుస్తున్నది-

ఉద్యోగుల కుతంత్రములకు రైతులు బలిపోకూడదు. మరియు వెంటనే తిరుపతి ఎస్టేటు రైతులు సభ్జరిపి తమ అమోదాన్ని, ఇంకా అవసర సూచనలను ప్రభుత్వానికి తెలుపడం అవసరము-

—ఒకరైతు.

జమీందారైతుల కిస్తూరిమిషను అపీలు

సంయుక్తరాష్ట్రాల్లో కాంగ్రెసు మంత్రివర్గం వారు జమీందారైతులకు కిస్తూరిమిషలు యిప్పించినారు. అట్లా యిప్పించడం చట్టవిరుద్ధమని, గవర్నమెంటుపైన జమీందార్లు హైదరలుకోర్టులో దావాతెచ్చి నెగ్గినారు. జమీందార్లకు 7 కోట్ల రూపాయలు లాభం వస్తుంది.

ఇప్పుడు హైదరలుకోర్టులో సంయుక్తరాష్ట్రప్రభుత్వంవారు దానిపై అపీలుచేసియున్నారు. కేసు నడుస్తున్నది.

నమ్మక మైన నగల వర్తకులు

గుండాల వేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

నమ్మకమగు బంగారు, వెండి నగల వర్తకులు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడియున్నవి. లేవి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును

పరిణామశూల నాకు పోయింది.

నెల్లూరు శానిటరీ ఇన్‌స్పెక్టరు సర్టిఫికేటు

"నేను సుమారు ఆరుసంవత్సరములుగా పరిణామ శూలతో బాధపడుచుంటిని. అన్నమేగాక, పాలు ఫలరసములుసహా తీర్ణముగాక వమనమగుచుండెను. ఆది రానురాను ముదిరి దుస్సహమైనది. వివిధ వైద్యవిధానముల ఆచరించినను వివిధ ఔషధసేవయుం నిష్ఫలమైనవి.

డాక్టర్ పి. వి. యస్. రావుగారి చికిత్సతో 10 దినములలో నిమ్మళించి, సుమారు 40 దినములలో పూర్తిగా నివర్తించినది. ఇప్పుడు సమస్తపదార్థముల భుజించి జీర్ణించుకొనుచూ, పూర్ణారోగ్యముతోనున్నాను.

పరిమందు నాకు సంతృప్తిని అయినది.

ఎం. చౌడేశ్వరరావు,
శానిటరీ ఇన్‌స్పెక్టరు,
నెల్లూరు మున్సిపాలిటి"

పరిణామశూలేగాదు, బోదకాలు - బల్లవాతనష్టం - నపుంసకత్వం - మధుమేహం - మూర్ఛ - మూలవ్యాధులు - సవాయిమేహకుష్టు - ఉబ్బస - ఱొయి - హ్యాడ్రోగ వగయిరా అన్ని వ్యాధులు గారంటీగా కుదుర్చబడును.

ఖుష్యాపరిక్ పండిత,
డాక్టర్. పి. వి. యస్. రావు,
ఎం.బి (హోమ్.) ఎఫ్.ఆర్.సి.పి & ఎస్(యిఎన్‌డి.)
సంతపేట-ఆంజనేయస్వామిదేవీధి డో. 109, నెల్లూరు.

డాక్టర్ సి. ఎ. కె. చార్య



పల్సు స్పెషలిష్టు

బృందావనం,
నెల్లూరు.

ఆంధ్రదేశమందు వాడిని పరీక్షించి, పాధ్యాపాధ్యములు నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు సిద్ధహస్తులు.

కన్సల్టేషన్ ఫీజు రు **1-0-0**

ఇంటివద్దకు వెళ్లి చూచుటకు **2-0-0**

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.

మహాకవుల్యాదయానికీ గడియారానికీ ఏమీ భేదంలేదు. కాని మానవహృదయానికీ ఈ మనిషి చేయలేదు. దేవుడిచ్చేది.

సాయంత్రంపూట ఒకపూలతోటలోకి షికారు కెళితే ఆపూలయొక్క సువాసన మనహాపికాగ్రమునకొచ్చింకో లేకో, అప్పుడే పరవశులమైపోతాము. ఆ ఆనందంలో గుండె నిలిచిపోయిందా అనే సందేహం మనకుస్తుంది మనకు. మనుష్యులకే కాదిమస్తు.

గడియారాలుకూడా పూలవాసనవసోకలే ఆగిపోతాయని ఇద్దరు ఫ్రెంచిసైంటిస్టులు కనిపెట్టారు. ఈవాసన గడియారంలోవున్న లూబ్రికేటింగ్ ఆయిలులో కొంతమార్పుకల్పి గడియారం ఆడకుండా చేస్తుందట.

★

"ఓడలు బండ్లనువ లెనే వాడంబడు కలిమి లేమి వసుధనుమమతీ" అనే సుమతివాక్యం వ్యర్థమవుతుందా? ఎన్నటికీకాదు. ముఖాన మూడు బంతులు పెట్టి వ్రాసిన బ్రహ్మకుతెప్ప భవిష్యత్ కాలగర్భంలో ఏమి ఇమిడివున్నదో యెవరికి తెలుస్తుంది?

'హాలీవుడ్' ఉత్తర అమెరికాలో కాలిఫోర్నియాలో వున్నది. ఇది 50 ఏండ్లక్రితము ఒక గొర్రెలకంచెగా వుండింది. ఈమార్గాన గొర్రెకాపరులు సదా సంచరిస్తుండేవారు. ఆప్రదేశంలో ఒకనిమ్మతోట మాత్రముండేదట. శ్రోవంతయు ముండ్లు, రాళ్లు, గుట్టలు, లోయలు. అంతా ఎగుడుదిగుడుగా వుండడంచేత ప్రయాణానికి కూడ వీలులేక జోలీప్రయాణాలు జరుగుతుండేవట.

ఇప్పుడో? "హాలీవుడ్" ఒక నవనాగరికమైన గొప్ప పట్టణంగా మారింది. ఫిలిం పరిశ్రమలో అత్యద్భుత ఖ్యాతిగడించింది. గొప్పగొప్ప రోడ్లు నిర్మించబడ్డాయి. ప్రతిరోడ్డుమీద ఎల్లప్పుడూ 5 వేల కార్లు ఒకటివెంబడి ఒకటి పరుగెత్తుంటాయి. హోటళ్లు, అంగళ్లు జానకొకటి వుంటాయట. పట్టణమంతా ఉద్యానవనములతో నిండి నిబిడీకృతమై వుండునట. ఒక బ్రహ్మాండమైన స్టుడియో వున్నదట. దాని పొడవు 5 మైళ్లు.

హాలీవుడ్ అనే సరస్సులో అందగత్తెలనే హంసలు సదా విహరిస్తుంటే ఒకమాటు పరికించని జన్మము జన్మమే.

✶



అవి - ఇవి

మొన్న మొన్ననే "బోండాంపెళ్లి" అనే సినిమా వచ్చిపోయింది. అందులో ఒక స్థూలకాయుడు తాను ప్రేమించిన ఒక అమ్మాయిని వివాహం చేసుకోడానికి చాల కష్టపడతాడు. తన స్థూలకాయం ఏవిధంతో కరుగుతుందా ఆ అమ్మాయిని ఎలా అనుభవిస్తామా అని మదనపడి ఆఖరుకు వ్యాయామంకూడా చేసి అట్లా కాక ఇహకాదనుకొని నిరాశచెందుతాడు. అలాంటివాండ్లు ప్రపంచంలో చాలామంది లేకపోరు. ఉన్నా వారింక నిరాశచెంది కష్టపడవలసిన అవసరంలేదు.

న్యూయార్కులోని ఒకవృక్షశాస్త్రజ్ఞుడు సీమవంగా, బంగాళాదుంప మొక్కలను రెంటినీ కలిపి, ఒక క్రొత్త మొక్కను తయారుచేసాడు. దీనిపేరు "పొటటో" లేక "టొమాటో." యిది కాచే ఫలములు స్థూలకాయములను సూక్ష్మంగా మార్చడంలో సాయపడునట.

★

క్రొత్తగా చెప్పులు కొనుక్కొన్నవాడు మెరిసే సరదా. కొనుక్కున్నామంటే బజారునుంచి ఇంటికి చేరుకొన్నేటప్పటికి అవి కరవసందావుంటే ఎంత సుకృతమురా అని అనుకుంటాము. అథవా కరచి పుండు చేయడంటే అది కొంచాన మానదు. మరిమిలా అవసపడుకుంటే జర్మనీలో కొయ్యతో చేసిన చెప్పులు వాడుతున్నారట. నిరంతరం యుద్ధముచే తోళ్లకు కరవేర్పడి వారు ఆ పనికి పూనుకున్నారు. ఆ చెప్పులు చేయడానికి కర్ర, చెట్టుబెరడు, పేను మొదలైనవి ఉపయోగిస్తారట.

★

ఇంగ్లండులో కోళ్లకు ఆహారపు కరవు ఏర్పడ కుండుటకై కొన్ని నూతన ఆహారములను వాటికి అలవాటు చేయుచున్నారట. ఒకడు కోళ్ళకు పెట్టే ఆహారంలో 100 కి 40 పాళ్లు రంపపు పొట్టు కలిపి పెట్టుతాడట. మరొకడు కోళ్లకు కాయగూరలు పెట్టుతాడట. ఈ ఆహారము తీవ్వడంవలన వాటి ఆరోగ్యమునకు ఏలాంటి హానికల్గలేదట.

★

ఇసుకలో ఇనుము లేనప్పు లున్నవని ఇటలీ వల శాస్త్రజ్ఞులు కనుక్కున్నారు. సముద్రతీరంలో వున్న ఇసుకలోని ఇనుమును సంగ్రహించుటకై ఇటలీదేశస్థుడొకడు ఒక ప్రత్యేక యంత్రాన్ని తయారుచేసాడు. ముమ్మందు ఇసుకలోని ఇనుమును గ్రహించు నిమిత్తం ఇటలీ ప్రభుత్వం యొక్క వ యంత్రాలు తయారు చేస్తుందట.

✶

ప్రపంచంలో కెల్లా గొప్పదైన సొరంగాన్ని త్రవ్వే ప్రయత్నాలు జరుగుతున్నాయి అమెరికాలో. కాట్స్కిల్ కొండలగుండా 85 మైళ్లు పొడుగున సొరంగంత్రవ్వి, హడ్సన్ నదివరకూ మార్గం ఏర్పర్చడానికి గామఅమెరికావారు కృషి చేస్తున్నారు. రెండు సంవత్సరాలనుండీ, 8000 మంది పనివాండ్లు ఆ సొరంగం త్రవ్వడంలో నిమగ్నులైవున్నారు. ఇది 1945 సంవత్సరానికి పూర్తి అవుతుందనీ, పూర్తి ఆయ్యేసరికి 7 కోట్ల పౌన్లు (91½ కోట్ల రూపాయలు) ఖర్చు అవుతుందనీ అంచనా వేయబడింది.

✶

క్రొలంబోలో హైకోర్టులో జూరరులుగా నియమించబడిన వారిలో ఒకడు 20 నిమిషాలు ఆలస్యంగా వచ్చాడు. "మీకోసం 20 నిమిషాల సేపు విచారణ ఆగిపోయింది. కనుక మీరు నిమిషానికి రూపాయచంతున జరిమానావిధించవలెను" అని జడ్జీఅన్నాడు. మోటారు నడుపువాడు లేకను రాలేదని జూరరన్నాడు. మీరు మరి ఒక కార్లో ఏలరాలేదు. అలాగు చేయలేదు. కాబట్టి అది మీ తప్పు అన్నాడు జడ్జీ.

★

రాజమహేంద్రవరము దగ్గర గోదావరినదిమీదుగా వేయబడియున్న వంతెన దక్షిణ ఇండియాలోనున్న వంతెనలలోకెల్ల మిక్కిలి పెద్దది. దాని నిడివి షుమారు 1¾ మైళ్లు.

★

భోపాలుదగ్గరనుండు సాంచి అను ఊరిలో అశోకచక్రవర్తి కాలపు స్తూప మొకటిగలదు. (స్తూపమనగా ఒక ఎత్తయిన దిబ్బ) దానికివాళ్లు నైపులందునూ శిలాద్వారాలున్నాయి. అవి ఒక ఆంధ్రరాజు ఏలుబడిలో కట్టబడినవని శిల్పశాసనములవల్ల తెలియుచున్నది. వాటిపైన దేవతలు, సింహములు, ఏనుగులు, మొదలైనవి చిత్రవిచిత్రముగా చెక్కబడియున్నవట. ఈఅద్భుత శిల్పములు లోకవిఖ్యాతమై పేరుపొందినవట.

★

ప్రతిసంవత్సరమూ, భారతదేశంలో తయారవుతున్న చిత్రాలక్రింద 1,20,00,000 అడుగుల ముడిఫిల్ము ఖర్చుఅవుతూవుండట.

✶

అమెరికాలో అన్ని శాఖలలోనూ పనిచేసేవారిలో స్త్రీలకంటే పురుషులే ఎక్కువ. కాని సినిమాలలోమాత్రం పురుషులకంటే స్త్రీలు నూటికి 8 మంది ఎక్కువగా వున్నారట.

మజ్జిగ (చల్ల) ఉపయోగములు

—తుంగ.

సాధారణముగా మజ్జిగ లేక చల్ల పుచ్చుకొన్న చలువచేయును. తేలికగ నుండును. వగరు, పులుపు రుచులు గల్గియుండును. జఠరపుష్టినిచ్చును. కఫవాతముల నణచును. త్రిదోషహరమైనది. వాపు (ఉబ్బు), ఉదరరోగము, మూలవ్యాధి, గ్రహిణి, మూత్రబద్ధము, అరుచి, కడుపులోని జల్ల, కామిలా, పాండురోగము, హృద్రోగము, మున్నగునవి శమింపచేయును. రక్తములోని వేడినితీసివేయును.

ఉష్ణశరీరులకు బలమిచ్చును. దేహపుష్టిని గల్గించును. క్షయ, జ్వరములు నిమ్మళింప చేయును. విషముయొక్క తీవ్రతను విరుచును. పొట్టలోనూ, కార్జము, లోనూవుండు వేడిని చల్లార్చును. ఇనుప గుండ్లుగాని, ఇనుప చీలలుగానికాల్చి మజ్జిగలో వేసి పుచ్చుకొన్న పొట్టకు వేడిచేసి, జీర్ణశక్తి ని హెచ్చించును. లోహముకాల్చివేసినమజ్జిగపుచ్చుకొన్న పైత్యపురక్త విరేచనములుకట్టును. బియ్యమును కొద్దిగా వేచ్చజేసి మజ్జిగలో వేసివుంచిన అన్నముతినిన ఉడుకువలన అయ్యే విరేచనములు కట్టును. అన్నంతోగాని, రొట్టెతోగాని, చల్ల పుచ్చుకొను అభ్యాసమున్న శల్యగత జ్వరములు పోవును. అగ్నిమాంద్య రోగుల పొట్టను సౌమ్యపరుచును. మిక్కిలి టీ పుచ్చుకొనుటవల్ల గలిగిన నర ములయొక్క శిథిలత్వమును పోగొట్టును. క్షయరోగ ప్రారంభమున ఉదయాన్నే చల్ల పుచ్చుకొన్న మేలుచేయును. గ్రీష్మంలో కొద్ది కొద్దిగా పుచ్చుకొన్నచో కామేపివృద్ధి చేయవలయును. తియ్యనిచల్ల పైత్యాన్ని, పుల్లనిచల్ల వాతాన్ని వగరుగానున్న చల్లశ్లేష్మాన్ని హరించును. మరిన్ని పులిచిన ఉదరము, కఫరోగము గుల్మ, శ్వాస, వాతము, ఈ వ్యాధులను శమింపచేయును. కొంచెము పులిసినది వీర్యవృద్ధి గల్గించును. మిక్కిలి పులిసినది లేలికయై ఆకలి పుట్టించును. త్రిదోషహారమైనది.

వాతమునకు పులిసిన చల్ల సైంధవలవణముతోనూ పైత్యవ్యాధికి తియ్యని చల్ల చక్కెరతోనూ, శ్లేష్మవ్యాధులకు వగరుగానున్న చల్ల శొంఠి పిప్పలి, మిరియాలు, ఏలకులు, ఆకుపత్రి, లవంగాలు వీని చూర్ణముతోడనూ,

గ్రహణీరోగమునకు, అగ్నిదీప్తికి ఉప్పుతోడనూ, మూత్రకృచ్ఛ్రమునకు బెల్లంతోనూ, పాండురోగానికి శొంఠిచూర్ణముతోనూ, మూలవ్యాధికి కొడిశచక్క చూర్ణముతోనూ, ప్రమేహానికి తేనెతోడనూ పుచ్చుకొన్న నెమ్మదించును.

కొన్ని తత్వములవారునూ, కొందరు రోగులునూ పుచ్చుకొన్న శ్లేష్మము, వాతము, అగ్నిమాంద్యమూ, ఆజీర్ణమూ, తలత్రిప్పుట, జ్వరమూ మొదలగువ్యాధులు జనించును.

దీనికి విరుగుళ్లు:-ఉష్ణవీర్యఔషధాలు, అల్లపుమురబ్బా, శొంఠి, సైంధవలవణము, శంఖభస్మం, ఉప్పు-ఇవి.

అప్పుడు వెన్నతీసిన ఆవుమజ్జిగ శ్రేష్టముగానుండును.

ఈక్రిందివారు చల్ల పుచ్చుకోగూడదు:-శ్లేష్మవాతతత్వములు కలవారునూ, దంతరోగులూ, వాపుగలవారు, శ్లేష్మవాతరోగులూ, బాలింతరాండ్రు, రక్తహీనమైనవారు, ఒంటినుండి రక్తము తీయబడినవారు, దెబ్బలు గాయాలుతగిలినవారు, మూర్ఛ, శ్రమ, పిడాహము శోషము, నవజ్వరం, రక్తపైత్యం, చిక్కిపోవుట, వాతశ్లేష్మజ్వరము కల్గినవారు చల్ల అట్టే పుచ్చుకోకూడదు.

మున్ముందు వ్యాసంలో మజ్జిగయొక్క పదివిధములైన భేదాలువాటిగుణాలనుగూర్చి వ్రాయబడును.

ఇప్పుడు ఇంగ్లీషువైద్యులు అన్నివ్యాధులలోనూ మజ్జిగ పుచ్చుకోమని సలహా ఇస్తుంటారు. ఏ ఏ వ్యాధికి ఏలాంటిమజ్జిగ పథ్యమో వారికి తెలియదు. కావున వ్యాధులుకలవారు ఆయుర్వేదవైద్యుల సలహాపొంది ఏవ్యాధికి ఏలాంటి మజ్జిగ శ్రేష్టమో తెలుసుకొని సేవించుట ఉత్తమము. గ్రామములో మజ్జిగ జ్ఞానములో నెయ్యి కూడదు అనేమాట ముఖ్యంగా దృష్టిలో వుంచుకోవలెను.

—

భాష ఐకమత్యం
సింధురాష్ట్ర మంత్రిప్రకటన.

సింధురాష్ట్రంలో వుండేవారింతా ఆ ...కి తెలిసే సామాన్యభాషలను వాడుకచేయడం రాష్ట్రజీవనానికి ముఖ్యావసరమని గుర్తించి సింధీ, హిందూస్థానీ భాషలను సింధురాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని విద్యామంత్రి జి. యం. సయ్యదుగారు ప్రకటిస్తున్నారు.

కథ-

చేయరానిపని

—మారెళ్ల సీతారామయ్య

2

ఎవరూ దూరేది ముందు. సంఘసంస్కర్తలా. వాలాంటివారని. విమర్శించుకుంటూ ఆలాగే చూస్తోంది. ఆ చూపుల్లో దృశ్య ప్రపంచమంతా వక్కమాటు గాఢాంధకారమై కనుపించింది. ఏమిచూస్తోందో. ఇప్పుడు తానేమిచేస్తోందో ఇంకేమి చేయాలోనికూడా తెలుసుకోలేకపోయింది. తనవర్తమాన దుఃఖమయ జీవితాన్ని మూకమాటు తలంచుకొనేకొద్ది సర్వాంగా: విరుఘారి కానుపిడితరై పులకిత గాత్రంబుతో ఆట్లే చెంతగచ్చుటరుగుపైన కూలబడి యిన్నాళంటూ కో పెద్దవేడి నిట్టూర్పుడిచింది కమల — తిరిగి:

సరే! కానీ? యింతవరకూ లోకానికి భయపడ్డాను. కమలా నీకా యిట్లాంటి దాంపత్యమబ్బిందనెవరైనా ఆడిగారా: నా జీవితానికి బాగుచెలిపారా? యీమాకోసమా అబ్బినవాళ్లే పరస్పరజారులు గావటంలేదా- నాలాటివాండ్లింకా చూచేదేంది. (నిరాశ్రయే ఇకోధంతే పండితావనితాలతా!) అన్నట్లు పరుల మెప్పులకై పరిపక్వ జీవితాన్ని పాడుచేయుదునా, మనస్సు నచ్చినవాని హృదయపూర్వకంగా ప్రేమించి, ప్రేమాంజలిచ్చి నాజీవనలతను తన్మూలక కామతరంగ డోలికనూగించి అపవర్గసౌఖ్యమనుభవించక ఎన్నాళ్లీ భర్తగల బ్రహ్మచర్యం అనుకుంటూ మరలాదే ఆలోచిన్తూ — సమాప్త: పారంగుడినికింకా పెండ్లికాలే! మంచి నవనాగరకుడే. విద్య, ఆడకువ, వయస్సు అన్నీసమానమే. నవీన పంథానుకూలుడుగూడానూ! అతడేగాని భర్తయితే మాడుపూలు ఆరుకాయలు కాయించవచ్చు నా జీవలతను యిచ్చారన్నగా: హృదయపూర్వకంగా ప్రేమించినవాడే భర్తగాని, హస్తస్పర్శకుకూడా నోచుకోలేని యీలాంటి బడుగులా భర్తలు- వీళ్లేమయినా ప్రేమామూర్తులా. కాబట్టి దోషంలేదని నిశ్చయించుకుని ఆట్టే పరవశమైంది. పాపం కమల.

రాత్రి 7 గంటలు దాటింది. ఓ కమలమ్మగారూ అంటూ పోరుక్కనుంచి పిలుస్తూ బోనకత్తె దయచేయండి భోజనానికన్నది. అంతటితో ఆమె ఆలోచన కంతరాయంగల్గింది. భోజనాలయినాక ఆలోచనా నిమగ్నినిగానే శయనించినది. ఎవరితోగాని మాట్లాడితే అనుమానమే. సినిమాలకు డ్రామాలకుపోనివ్వరునరే బజారుల్లోకికూడా పోనివ్వరేం కొంప మునుగుతుందోనని. అడవా బయటివాకిటి కొచ్చానంటే యిక అవాళ దెబ్బలూ, తిట్లూ జాతరే. యిదంతా మామూలయిపోయింది. ఇంద్రియాల్ని బంధించి ఘోషపెట్టేదేకాకుండా ఇట్లోనుంచికదలవద్దని ఘోషాస్త్రీని జేశారు. యిది నిజంగా ఘోషే. స్వేచ్ఛలోవున్నంత విముక్తి నిర్బంధంలోనుండదు. అదీ సనాతనధర్మమే నంటారుగా మరి అని యింకా యెన్నో నూతనభావాలతో నిద్రపోలా పాపం.

యీ మెకెథ యింతటితో ముగియక యింకా దుఃఖసంతోషం. చివరికి ప్రపంచ మార్గదర్శకమై అందరిని తనమార్గానికి త్రిప్పుకోగలిగింది. చదువరులకిది ముఖ్యమే. మాలిగేనక్క సెత్తిన తాటికాయ పడ్డట్టయింది కమలపని. భర్తకప్పుడే యమధర్మరాజు పిలుపు వచ్చింది. హఠాత్తుగా. యింకేముంది. ఆకాశమిరిగిపడ్డట్టయింది. వయస్సా ముందూ లేక. చిన్నతనం. అప్పుడే వైధవ్యం.

యివన్నీ అనుభవించేవాళ్లకే కాకుండా వినేవాళ్లకే కడుపు చెరిలిపోతుంది. కమల యిలా రోదిస్తుంది. ఒకభాగమే యిక్కడిస్తాను చూడండి మాదిరికి.

హా దైవమా యీకరము వచ్చిడే మసలింపకేసితివా. నాచిన్ననాటి భోగమంతా పెండ్లితోనే అంతమయిందా. యీకమలమూనాటికే పరిపక్వమయినా మారుకాలుకకు హృదయం నీరైపోయినా నేటివరకూ వేర మీరలేకే. ఏమందర కందర్పుని సందిడులలోనో ఏనవమోహనాంగుని నవ్యవిలాస లావణ్యసరస్సుల్లోనో కమల జీవనలతాకుడుంగము వృద్ధిజెందగలదని నా చిన్ననాటి పూహలన్ని ఆసుజేలతో అడుగంటినవా? నాకప్పుడే వైధవ్యమా! ముక్కుపచ్చలారని యీ పిన్నవయసునే నాముఖదర్శనము సూచకమని తోలగువారింగని నేసెట్లు భరింతును. యిహసౌఖ్యానికి నోచుకోకపోయినా అలంకారమీనాటితో అడుగంటెనే. యీకమల కాంతికప్పుడే నూరేండ్లు గెండినవా. నాలోటులెంతమంది నీ కష్టాలకాహుతిజేసి వైధవ్యమెడిగట్టినావోగదా. పెండ్లినాడే యిది కుక్కనోటి బోనమనుకున్నాను. అనుకున్నంతయింది నాకెపెండ్లొద్దని ప్రతిఘటించకలేక నాగోయి నేనే త్రవ్వుకున్నాను. అనుభవించకతీరునా. తల్లిదండ్రులారా మీరు నాపాలిటికి మృత్యురూపులయి కడుపారగని అల్లారుముద్దుగా పెంచి అనంతకల్యాణానికిరువై యీకమలను నీచమయిన డబ్బుకాశించి ముసలివానికంటగట్టి నానెత్తిన నిప్పులుచల్లినారే. మీరింత కఠినహృదయులూ. ఇది చేయరానిపని అని తోచలేదా? కూటికిలేని ఒక యీడుకోడు మనమైనా యిదంతా రాకుండునేమో గదా? నా వక్కడాని కన్నీటిబిందువులే ఆకాశమంటినవి. యింకెందరున్నారు యిలాంటివారు. అన్నీ నిక్కమైతే సనాతన ధర్మశాస్త్రము తగలెట్టకుందువా? యిట్లాంటివారి నుద్ధరించి సంఘాన్ని ముందుకు సాగించేవారే లేరా? ఎన్ని గర్భస్రావాలు తమిండ్లలోనే గుట్టుగా భరించుకుంటున్నారు, అవన్నీ మీధర్మశాస్త్రమొప్పుకుందా? వృద్ధవివాహాలు అరికట్టి వితంతువివాహాలకు దారితీస్తే యీ ఘోరాలన్ని మాసిపోయి స్వేచ్ఛాజీవనంగాదా? అప్పుడీ జారత్వాలు రహస్యగర్భస్రావాలు మాసిపోవా! అని తన వర్తమానాన్ని ప్రపంచానికి గురిజూపి వినేవారి హృదయాలు బ్రద్దలయ్యేట్టుగా ఏడుస్తుంది కమల. క్రమేణ కొంత వుపశమనం కలిగించుకుని వితంతు వివాహానికి దారితీసి అందరికి మార్గదర్శకురాలౌదామని యిలా చేసింది.

యింకా: వక్కతే యింట్లో. యిదివరకే తన కింజల్క మధురమాస్వాదింప ఆహ్వానించిన పారంగాన్ని పిలిచింది. ప్రేమ చూపులనే దూతికనంపి, అడ్డులేని కమల హృదయ సరోవరంలోనుంచి మోహవీచికలా పారంగాన్ని పరిభ్రమించి పడమొదలెట్టాయి. మన్మథుడుగూడా తన పరుగుబాణాలు యిదే సమయమని పొంచివేస్తున్నాడు పరస్పర వీక్షణాలు. సరసోక్తుల్లోకిదిగి పరస్పర గాఢాలింగంతో పూర్తిగాక మధురభాషలు దంతనఖక్షతములు కుమారి ప్రణయకలహానికి దింపింది. దాంతో అంతమొందక చిక్కుపడిన ముంగురులతో. త్రిలిన కంచుకంతో రాలిన తారహారాలతో పగిలిన అధర బింబాలతో నలిగిన దేహాలతో కరకంకణాన్యనులతో చిలిపి చెమ్మటలతో పరస్పర ప్రేమలతలతో పెనచుకొని కమలంలో మధువును కడుపార త్రాపుచూ సురతాంత తాంతులై ప్రణయ ఘట్టాన్ని పూర్తిచేశారు.

అబ్బా: యీకమల యెన్నడో పరిపక్వమై అందలి మధువ్రగోలగల పారంగం రాక కెదురు చూస్తున్నందులకు, అపర్ణమైన గుడ్డగూబ కబ్బికనుగందినమూ యీనాటికే మరల వసంతోత్సవమైనా పంటపండినది. నాభూతకాల వ్యాకులమిప్పుడు సంతోషంగా మారింది. నా అధిపాత జీవితాన్ని మధుర ప్రణయ జీవితంగా చేసుకోగలిగానని పతికి సంతసం తెలిగించి కమలా పారంగాలు క్షణమైనా వృథాచేయక కామతరంగ డోలికలనూగి ఆనందాబ్ధిలో మునిగిపోయ్యారు. అదాటినుంచి మన పారంగం ప్రేమభర్తయ్యాడు. వితంతువివాహాని పేరెట్టి యిద్దేచ్ఛగా జరిగించారు. ఎవరూరాలే. ఎందరో దూషించారు. కులం వెలేశామన్నారు. బ్రాహ్మణకులం చెరపటానికి పుట్టిందన్నారు. యింకా యెన్నో తోచినట్టు అన్నీ కమల చెవుకోచ్చాయి. ఆలోచించింది. ఇప్పుడుకూడా నాకర్తవ్యాన్ని నెరవేర్చక పూరకున్నానంటే లోకానికంతా ద్రోహంచేసిన దాన్నవుతానని తన కర్తవ్యాన్ని నిర్ణయించుకుంది. యీనాళ కమలమ్మగారింటివద్ద బహిరంగసభని వాల్ పేపర్లు తెల్లవారేప్పటికే అంటించబడినవి. అందరూవచ్చారు సభాప్రారంభం తనఆధ్యక్షత క్రిందనే అయింది. ఆధ్యక్షోపన్యాస సారాంశమిది-

నేనొక లేదకుటుంబములోని పిల్లనైనా నాకక్కని పెండ్లి. వెంటనే వైధవ్యం. మళ్ళీపెళ్ళి యీకథంతా జరిగింది. నా మళ్లీపెళ్లి కెందరో వినుక్కున్నారు. అసలు రాలేదుగూడాను. పెళ్లిలేకుండా రహస్య సంభోగాలు మరిగి యింకా యెన్నో కృూరకృత్యాలుచేసి వ్రేలుపెట్టి చూపించుకునే కంటే యిదేచాలామంచిది. మళ్లీ పెండ్లంటే పెద్దలకి వళ్లుమండుతుంది. అసలీ బ్రాహ్మణులుచేసే అక్రమాలివ్వే. వాళ్లకుడబ్బు పిచ్చి ఎక్కువ గావటాన నోరెరుగని కూనని అమ్ముకుని కరగతినేది. పెండ్లాంపిచ్చితో ఆస్తంతా పోగొట్టుకొని చేసుకుని అడుక్కుని తినేది అతనికూడా యిలాగే అమ్ముకునేది. అమ్మటం కొనడంలేకుండా మంచి మనుమిస్తే యీ అత్యాచారాలు జరుగవుగా? ఎంతమంది బాలరండలున్నారో ఎంతమంది బ్రహ్మచారులో ఎన్ని అక్రమాలో విమర్శిస్తే తెలుస్తుంది. స్వచ్ఛమయిన మళ్లిపెళ్లికి శాస్త్రమొప్పుకోదటగాని. యీ బాలవిధవలవల్ల జరిగే రహస్య జారత్వం గర్భస్రావాలు లేక దేశంమీదపోవడం యిల్లాంటివన్నీ అన్న చెల్లెలంటే అన్నను తిరిగి భార్యను చేసుకుని సంసార మెక్కేను కోవచ్చునట. చెల్లెలికి మగడు చస్తే అన్నీవదిలేసి యింటబడి దాసీమోస్తరు బండచాకిరి చెయ్యాలట. యిదేనా న్యాయం. మానవజన్మమంతా వకటిగాదూ! యింకా ఏపాలఘాటునుంచో పడోందలెట్టి ఏకులం దాన్నో తెచ్చుకుంటూ యిక్కడుండే వాండ్లెన్నో అంతశ్ఛాఖలట. వకరికొకరికి పొత్తుకుదరదట. అసలు కులవిపక్షలే లేదనుకునే యీరోజుల్లో కూడా యీ ఆచారమేంటి జాపలకు విశాల హృదయాలతో దీర్ఘంగా ఆలోచిస్తే యీలాంటివారి మనోవేదనలు అక్రమాలు విధిగా పెళ్లిచేస్తే రానగిన సుఖము తెలిదాగాదు సంఘసంస్కర్త ఎందుకపూనుకోవాలి. స్త్రీలంతా యిందులో పాల్గొవాలి. ప్రత్యేక సంఘాలుండాలి. వీళ్లకింకా నొక్కచెప్పి చూపించి మనస్సు మార్చాలి. వృద్ధవివాహాలు అరికట్టి వితంతు వివాహాలకు దారిత్రొక్కితే యిప్పుడిష్టపడని వారంతా మనదారిన్నే నడుస్తారు. స్త్రీలేసేన్ని బలపరచాలవింది. అంటూ దీర్ఘంగా పుపన్యాసమిచ్చింది కమలమ్మ యిది విసేటప్పటికల్లా ప్రక్కలంతా కన్నీరుటకనుపడింది. అప్పుడు వ్యతిరేకించి దూషించినవారలకు హృదయపరివర్తనకలిగి అపలిదంతా చేయరానిపని. కమలమ్మ చెప్పిందే మంచిదనుకుని హార్దక్యములతో సర్ధముగించి తమ వితంతు కుమార్తెలకు మళ్లీపెళ్లిచేశారు. సంఘాలుపెట్టేరు. కమలనందరూ ప్రశంసించారు. క్రమంగా పట్టణ గ్రామాల్లోకూడా జరిగాయి. ఎంతమంది ప్రాణాలో సౌఖ్య మనుభవించాయి. క్రమంగా శారదాచట్టలోకి వచ్చిందిగాని యిప్పుడింకా ముందుకు రావాలి. ఎట్లావస్తుంది నిద్రపోతుంటే. పట్నాల్లోగాదు, పల్లెల్లో చేయాలె. ఇక్కడేవుంది అడవి

చూచారా కమలమ్మగారి కథంతా యెటుపోయి ఎటువచ్చిందో? కమలను, పారంగను యిద్దరూ చాలాకాలం సుఖంగా గడిపారు. ఈ వుద్యమాన్ని వృద్ధిచేశారు. కమలమ్మగారూ యీ మాభూలంతా యింకా నిద్రపోతున్నారు. నీవు కమలావివిగాబట్టి ప్రతివారి హృదయకమలంలో దూరి నీసిధి నెరవేర్చుకో. ఎన్నోప్రాణాలు నీకు నమాంజలులిస్తారు. నేనుగూడా నీకు జోహారులిస్తున్నా. శలవివ్వు. యింతటితో విరమిస్తా.

సమాప్తి.

—

అఖిల భారత విద్యార్థిసమ్మేకట్టు.

విద్యార్థి ఫెడరేషన్ తీర్మానం.

లక్నోలో సమావేశమై 3 రోజులు చర్యలు సాగించి విద్యార్థి ఫెడరేషన్ వారు ఇట్లా తీర్మానించారు. దేశమంతటా ఒకేరోజున రాజకీయ నాయకులందరినీ నిర్బంధమునకు గురియైనవిద్యార్థి సోదరుల నందరినీ విడిపించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ, ఆందోళన సాగించుటకై విద్యార్థులందరూ ఆరోజున సమ్మెకట్టు కట్టవలెను.

—


సింధురాష్ట్రంలో విద్య

మున్షీగారి అసమ్మతి.

"194 ' మార్చి 31 వ తేదీనుండీ సింధురాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన భాషల పట్టీలోనుంచి మార్వారీ, గుజరాతీ భాషలు తొలగింపబడినవి. ఇదిచాలా అన్యాయం. సింధురాష్ట్రానికి వెన్నెముకలై వర్తక వ్యాపారములందున్న గుజరాతీలు మార్వాడీలు ఎక్కు కరాచీ నగరంలోనే ఎంతోమంది వున్నారు. వాళ్లకు భాషా స్వాతంత్ర్యం లేకుండాజేయడం కేవలం సంకుచిత రాష్ట్రవాదం" అని మాజీ బొంబాయిమంత్రి మున్షీగారు సింధు కాంగ్రెసు నాయకుడైన సిధ్వాగారికి వ్రాసినారు.

—

రు 3 లు- స్పెషలు వస్తువులు రియల్, లీవర్, వాచ్. స్విట్జర్లాండులో చేయబడినవి. 18 క్యారెటు, గోల్డన్ కేసు, లీవరు, గుండ్రమైన గడియారం రు 5-15-0. నెం 3. క్రోమియంకేసు లీవరుగడియారం రు 4-12-0. నెం 4 జ్యాయెల్ 'వింటాన్' లీవరు గడియారం గోల్డన్ 7-15-0. నెం 2. పాకెటు గడియారం 3-0-0. అన్నిగడియారములు క్రొత్తవి కరెక్టు గంటను చూపును. 5 సంవత్సరములు గ్యారంటీ. ఒకసారి వాడిన మీకే తెలియును. పోస్టేజీ 8 అణాలు ఎక్స్ట్రా.



Wel ingdon Watch Co. (Z) Matunga, Bombay No. 19

అరెస్టు ★

పండిట్ జవహరిలాల్ నెహ్రూగారిని 31 తేది ఉదయం 8 గంటలకు చీమోకీ స్టేషనువద్ద అరెస్టుచేశారు



★

చేతులాలేవు మ్రొక్క, పూజించుటకును
పున్నాలా కోయరాదట పూవుదోట,
వా క్రవ్వ సూనోపయోగము వలనుపడదు.
మనసు చేతనె మాత్రాత్మ మాన్యచరితు
అర్చనము సేతుమిక నెవరడ్డుమాకు.

—నీ తమ్ములు.

★

అక్టోబరు 31 వ తేదీన ఉదయం 8 గంటలకు చియోకీ స్టేషనువద్ద, వర్ధానుండి అలహాబాదుకు తిరిగి వెళ్లుచుండగా, పండిత జవహరిలాలు నెహ్రూగారు అరెస్టు చేయబడినారు.

గాంధీగారివద్దనుండి అత్యవసరమైన పిలుపురాగానే వర్ధాకువెళ్లి గాంధీగారితో ఏడుగంటలసేపు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గుఱించి చర్చించి మళ్లీ స్వగ్రామానికి నెహ్రూగారు పోతూవుండినారు.

గోరఖ పురముసందిటీవల నెహ్రూగారు గావించిన ఉపన్యాసములు అభ్యంతర కరమైనవని ఇండియా రక్షణపు చట్టపు రూలుక్రింద ఈ అరెస్టు గావింప బడిరని తెలియుచున్నది.

అలహాబాదులో పోలీసు సూపరింటెండు గారియింట నెహ్రూగారికి భోజనవసతి ఏర్పాటు జేయబడినది.

నెహ్రూగారి సోదరీమణులు శ్రీమతులు విజయలక్ష్మి, క్రిష్ణగార్లు, మాజీకాంగ్రెసు రివిన్యూమంత్రి రాఫీ అహమ్మదు కిద్వాయిగార్లు నెహ్రూగారిని పోలీసు సూపరింటెండు గారియింట సందర్శించినారు.

కేసువిచారణ గోరఖపూరులో జరుగుతుందని తెలుస్తున్నది.

జమీన్ రైతు

1-11-1940

తిరుగా వెంకటగిరి కంచెల నిర్బంధాలు

1931లో వెంకటగిరితాలూకా కంచెల గలాటా ప్రారంభమగుటయు ఎస్టేటువారు పోలీసులు ఏకమై రైతులను తీవ్ర నిర్బంధాల పాలు జేయుటయు, కేసులు బెట్టుటయు, బందోబస్తు ఖర్చు రెండు వేల రూపాయలవరకు వసూలు పరచుటయు, ఆ ఉద్యమ గ్రామాల్లో ప్రతి గ్రామానికొక ఔట్ పోస్టు నెలకొల్పుటయు, ఎస్టేటువారు రైతులపై ప్రభుత్వపు క్రూరదృష్టిని ప్రసరింపజేయుటయు, రైతునాయకులపై సెక్యూరిటీ కేసులు బెట్టుటయు జరిగిన సంగతి పాఠకులు యింతలో మరచియుండరు.

1 సంవత్సరం తీవ్రప్రతిఘటన జరిగిన తర్వాత ప్రభుత్వము నిజమును తెలుసుకొని జిల్లా అధికారుల ద్వారా ఎస్టేటుకు రైతులకు రాజీచేయించి అప్పటికున్న క్రిమినల్ కేసులన్నీ తీసివేసి, నాయకులపైనున్న సెక్యూరిటీ కేసులు విత్ డ్రా జేసి కంచెల విషయంలో రాజీజేసి కంచెల మొత్తములు హెచ్చించకుండా ఏ గ్రామ కంచెను ఆ గ్రామానికి యిచ్చునట్లును, కంచె మొత్తమును రెండు వాయిదాల్లో కట్టునట్లును తీర్మానించిరి. ఆవిధంగానే గత 7 సం॥ జరిగింది.

ఈసంవత్సరం ఎందుకనో అకస్మాత్తుగా ఎస్టేటువారు యీ పద్ధతిని రద్దుచేసి కంచెలు బహిరంగ యేలంలో హెచ్చుపాట బెట్టినవారికి యిచ్చేట్లు నోటీసులువేసి గత 20 తేది నుండి యేలములు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

ఎస్టేటు యీవిధంగా రైతులను రెచ్చగొట్టి కయ్యానికి కాలుదువ్వడం చాలా అక్రమం. రైతులు ఏకష్టాలకైనా ఓర్చుకుంటారుగాని పశుగ్రాస విషయంలో ఓర్చుకోజాలరు. అందువల్లనే రైతులను రెచ్చగొట్టడానికి ఎస్టేటు పూనుకున్నట్లుంది. గత పర్యాయం గూడా ప్రభుత్వానికీ కాంగ్రెసుకు పోరాటం జరిగే సమయంలోనే యీగలాటా తెచ్చిపెట్టారు. ఇప్పుడు గూడా అలాంటి సమయాన్నే చూచి రెచ్చగొడుతున్నారు. ఇప్పుడైతే సులభంగా ప్రభుత్వసహాయం దొరకతుందనీ, రైతుల కోర్కెలనునిష్ఫలన చేయచ్చుననీ ఎస్టేటు సంకల్పంగా ఉండొచ్చు.

రైతులు ఉదాసీనం వహించడానికి వీల్లేని పరిస్థితులు. ఒక గ్రామకంచె మరో గ్రామానికి యివ్వవచ్చును. లేక పదిగ్రామాల కంచెలు ఒకరికిచ్చి పీడించవచ్చును. కంచెల రేట్లు పెంచవచ్చును. ఎన్నోవిధాల బాధించవచ్చును. అందుకోసమే యీపన్నాగం పన్నినారు.

జిల్లా అధికారులు వెంటనే ప్రవేశం గల్పించుకొని వెనుకటి విషయాలు పరిస్థితులు, రాజీపద్ధతులు విచారించి సమరస పెట్టడం అవసరం. లేకుంటే విషమించవచ్చును.

ఎస్టేటుపరిస్థితులు నానా చీకాకుగా ఉన్నవి. జమీందారుకు పరిపాలనలోఏమీ జోక్యంలేదు. అసలే దివానులేడు. ఇక బాధ్యతలేని వ్యక్తుల పాలన. ఇంతపెద్ద ఎస్టేటు అలనా పాలనాలేని విధంగానడుస్తున్నదంటే దుఃఖించవలసినవిషయం. కావున వెంటనే ప్రభుత్వం ఒక అధికారయుతుడైన దివానును నియమింపజేసి యీగలాటా రాకుండా సమరస పెట్టదరని కోరుచున్నాము.

——

అభిప్రాయాలు:

కొత్తపత్రికలు.

"దేశాభిమాని"(వారపత్రిక) నాల్గుసంచికలను అందుకున్నాము. సంపాదకులు శ్రీ పాములపాటి వేంకట క్రిష్ణయ్యగారు. గుంటూరునుంచి వెల్వడుతున్నది. దినపత్రికల్లో వచ్చే దేశీయ రాష్ట్రీయ వార్తలేగాక, జిల్లాయొక్క ముఖ్యమైన సమస్యలను చర్చించడానికి పూనుకుంటే, 'దేశాభిమాని' జిల్లాకు ఎంతో సేవ జేయగలదు.

★

"యువకళ" మరొక నూతన మాసపత్రిక. సంపాదకులఉద్దేశ్యములుగొప్పవి. నిష్పక్షపాతబుద్ధితో సద్విమర్శలద్వారా సాహిత్య లోకానికి, సినిమారంగానికి సేవజేయడమే వీరి సంకల్పం. "కళ"ను గురించి మల్లాది అవధానిగారి చక్కని వ్యాసంవున్నది. చదువదగిన పత్రిక. ప్రోత్సహింపదగినది. వాల్టేరునుండి వెల్వడుతున్నది. పుల్లేపు వెంకటభాస్కరరావు, పన్యాల వెంకటరంగ నాధరావు, రాచకొండ విశ్వనాథశాస్త్రిగార్లు సంయుక్త సంపాదకులు.

★

గ్రామ పరిశ్రమల నిరూపణము.

గ్రామపరిశ్రమల యభివృద్ధిని గురించి మధ్య రాష్ట్రములందు గావింపబడిన పరిశోధనా ఫలితమును జె. సి. కుమారప్పగారు గ్రంథరూపంగా అప్పటి కాంగ్రెసు మంత్రివర్గంవారికి నివేదించినారు. దానిని తెలుగులోకి శ్రీ మానికొండ సత్యనారాయణ శాస్త్రిగారు అనువదించినారు. గ్రామ పరిశ్రమలందు అభిమానముగల వారెల్లరికి పఠనీయమగు గ్రంథము. ప్రచురణకర్తలు వినయాశ్రమ నిర్వాహకులైన శ్రీ గొల్లపూడి సీతారామ శాస్త్రిగారు.

——

** విమర్శలు **

ఫ్రెంచిదేశపు రాజకీయ వాతావరణం అత్యంత కల్మషమైపోయింది. స్వాతంత్ర్య ప్రియులందరికీ హృదయవేదన కల్గిస్తున్నది. ప్రపంచానికి విప్లవ సందేశాన్ని అందజేసిన ఫ్రాన్సు నేడు నాజీ కిరాతకులకు పాదాక్రాంతమై పోవలసి వచ్చింది.

పీటైను సేనానికూడా తనస్థితినిలాంటి శాపే అసహ్యించు కుంటున్నాడేమో పాపం! కుటిలుడైన లావలుమంత్రి చేతిలో కీలుబొమ్మ అయినాడు. లావలు సంపూర్ణంగా నాజీ పక్షపాతి. నాజీ నియంతను సమాధాన పఱచేందుకు ఎంత దూరమైనా పోవడానికి ఇతడు సంసిద్ధంగా వున్నాడు.

★

1935 లో ఈలావలు మంత్రి ఆంగ్లమంత్రి సామ్యుయలుహోరు కలసి అబిసీనియాను ఇటలీకబళించేందుకు అంగీకరించారు. అందుమీద ఇంగ్లండులోని కామన్సుసభలో, ఫ్రెంచి శాసనసభలోనూ, వీరివర్త్యను గర్హిస్తూ ఉపన్యాసాలు గావింపబడినవి. ఇంగ్లీషు, ఫ్రెంచి ప్రభుత్వాలు ఈ మంత్రులను పాలకవర్గంలో వుంచుకోటానికి సిగ్గుపడవలసి వచ్చింది. వారం రోజుల్లోగా ఇంగ్లీషు, ఫ్రెంచిమంత్రి వర్గాలనుండి హోరు, లావలుగార్ల స్థానే కొత్త మంత్రులు వచ్చారు.

★

ఆలావలు మళ్లీయిప్పుడు ఫ్రెంచి భాగ్యవిధాత అయి కూర్చున్నాడు. రాజకీయ కాలచక్రం ఎట్లా తిరిగి వచ్చిందో గమనించండి!

జర్మనీకి ఈ తరుణంలో ఫ్రెంచి మిలిటరీ నావిక సహాయం గావించేందుకు పీటైను అంగీకరిస్తే, ఫ్రెంచిదేశపు అధోగతి సంపూర్ణమై పోతుంది. అంతేకాదు ప్రపంచం ఇంకా అధోగతిలోకి దించిన నిందనుకూడ ఫ్రెంచి దేశం మోయవలసి వుంటుంది.

★

లండనునుండి వచ్చిన కేంగువాలు వార్తా శేఖలో, ఇదివరకు నిజమా, అబద్ధమా అని లోకాన్ని కలవరపరచిన సంగతుల విషయమై వివరం తెలుపువచ్చింది.

రష్యాలోని 'బాకూ' నూనెగనులపై దాడి సల్పడానికి ఆంగ్ల-టర్కీషు ప్రభుత్వాలు కుట్ర పన్నినవని జర్మనీప్రభుత్వం ప్రచారం సాగించింది. రష్యాను, టర్కీని వేరుచేయవలెనని ఆ ప్రచారసంకల్పం. ఆకార్యం నెరవేరలేదు.

కాని ఆవార్తలో సత్యంవున్నదా లేదా అని ప్రపంచం అప్పట్లో నిర్ణయించలేకపోయింది.

★

నిజం యిప్పుడు తెలుస్తున్నది. ఆంగ్ల, టర్కీషు ప్రభుత్వాలు కలలోకూడా అప్పటి రాజకీయ పరిస్థితుల్లో రష్యామీదికి దాడివెడలే సంకల్పాన్ని కల్గివుండడం అసంభవం.

కాని, మధ్యప్రాచ్యంలోవున్న సైన్యాధికార్ల అసంబద్ధప్రవర్తనవల్ల చిక్కువచ్చింది. ఒకవేళ అయితే గియితే, రష్యా యుద్ధంలోదిగి, టర్కీమీదకువస్తే అప్పుడు మధ్యప్రాచ్యంలోని ఆంగ్ల వైమానికశక్తి, టర్కీ వైమానికశక్తి గలసి రష్యాలోని 'బాకూ' నూనెగనులపైకి పోయే మార్గమేట్లానని, టర్కీషు, ఆంగ్ల సైన్యాధికార్లమధ్య సంప్రతింపులు జరిగినవట. అది! ఫ్రెంచిదేశంలోని రాజకీయనేత్తలు కొందరు తెలిసికొని తర్వాత జర్మనీప్రభుత్వానికి తెలిపింది. విమ్మట ఫ్రెంచి విదేశాంగకార్యాలయం జర్మనీకి స్వాధీనమైన తర్వాత, టర్కీలోని ఫ్రెంచిరాయబారి ఇందుమూర్చి వ్రాసినలేఖ కన్పించింది. దాన్ని వినియోగించి నాజీలు ప్రపంచమంతా ప్రచారం జేశారు.

★

సైన్యాధికార్ల అప్రమత్తతవల్ల, దుస్సలహాలవల్ల జరిగిన కోచనీయమైన ఘటన ఇదివకటే గాదు.

బర్మారోడ్డును మూయవలెనని బ్రిటను విదేశాంగ కార్యాలయానికి సంకల్పం లేనేలేదట. తూర్పు ఆసియారంగంలోని సైన్యాధికార్ల సలహామీద ఆపనికి బ్రిటిషు ప్రభుత్వం పూనుకున్నదట.

★

బ్రిటిషు ప్రభుత్వానికి ఇదిరెండు గుణపాఠాలుగా ఏర్పడగలవు. భవిష్యత్తులో, విదేశాంగకార్యాలయంవారే స్వతంత్రంగా ఆలోచించి, సరియైన నిర్ణయానికివచ్చి, తదనుసారంగా ప్రవర్తించవలెనని సంకల్పించి యున్నారట.

అదే మంచి పద్ధతి. సైనికాధికార్ల సలహా సంపత్తి యుద్ధసమయంలో ముఖ్యావసరమే. కాని విశాలమైన ఒకపాలసీ నిర్ణయించుకోవలసినపుడు మంత్రుల యొక్క స్వతంత్ర వివేచనాశక్తియే ఎక్కువ సహాయకారిగా వుంటుంది.

★

మైసూరు రాజ్యంలో మాజీమంత్రిపై ఆంక్ష విధించబడినది.

ఇండియా రేపు స్వతంత్రదేశమైతే, ఈరాజధానీ మంత్రుల క్రిందనే మైసూరురాజ్యం వ్యవహరించవలసివుంటుంది. అంతటి హోదాగల వ్యక్తి యొక్క నోటికి తాళంవేస్తామని బయలుదేరడం మైసూరు సంస్థానానికి తగినపనికాదు.

ఇంతకు గోపాలరెడ్డిగారు గాని ఆయనతో వచ్చిన కాశీశ్వరరావుగారుగాని సంస్థాన ప్రజాసేవకులైన చెంగల్రాయరెడ్డి, సంపంగి రామయ్యగార్లు చేసిన నేరమేమి?

★

సంస్థానంవారు ప్రవేశపెట్టిన నూతన సంస్కరణల ప్రకారం జరిగే ఎన్నికలలో మైసూరు కాంగ్రెసుపార్టీకి వోట్లుయివ్వమని వారుజెప్పినారు. కాంగ్రెసువారు మెజారిటీగారావడం సంస్థానాధికార్లకు రుచించదుకాబోలు! వీరి ప్రచారం వల్ల కాంగ్రెసుసభ్యులు మెజారిటీగా వస్తారని వారికి భయమా?

అంత భయమున్నట్లు ఎందుకు ప్రవేశపెట్టినట్లు ఈ సంస్కరణలను?

ప్రజలకు వోటింగుస్వేచ్ఛ లేకపోతే, ఇంకా సంస్కరణ ఏమిటి? ఏపార్టీవారు, ఆపార్టీ ఆశయాలను ప్రచారం జేసుకోవడానికి వీలులేకపోతే, వోటర్లకు విచక్షణకు, స్వేచ్ఛకు అవకాశం ఎక్కడున్నది?

★

శరత్‌బాబుమీద కాంగ్రెసు వర్కింగుకమిటీ తీసుకున్న డిసిప్లినరీచర్యవల్ల, బెంగాలులో కాంగ్రెసు గుడారంలో కోపాలు వైషమ్యాలు మరీ మరీ పెరిగిపోతవి.

శరత్‌బాబు చేసిన పనులన్నీ మంచివేనని మేము సమర్థించము. కాని ఒకేముఠాలోవున్న వారిలో అంతర్విభేదాలు వచ్చినతర్వాత, ఒకరొన్నొకరు అనవసరంగా తూలనాడుకుంటారు.

మొదట ఈకల్లోలం రావడానికి అధ్యక్షుడైన సుభాష్‌బాబుపట్ల కాంగ్రెసు వర్కింగు కమిటీవారు చూపించిన నియంతృత్వ వైఖరి కారణం.

ఇంతటనైనా వారావైఖరిని మానుకొని, కేవలం పంతంకోసం ప్రతిష్ఠకోసం ప్రాకులాడక, బెంగాలులోని అన్నికాంగ్రెసుశాఖలవారిని ఏకం జేసే సూచనను పాటిస్తే బాగుంటుంది. లేకపోతే బెంగాలు రాజకీయాలు మరింత కల్మష భూయిష్టమౌతాయి.

——

నెల్లూరు ముచ్చట్లు:

-విమర్శకుడు

కమీషనరుగారు.

హెల్తు కిష్ట్రావు విషయం రామాంజాలు శెట్టీ కాదు ఇతర కంట్రాక్టింట్లుగూడ వున్నవి. అధికార్లు బకేసోట వుండడంవల్ల వ్యక్తిద్వేషాలు వ్యక్తి అభిమానాలు పెరగడం సహజం. వీటిని నివారించే మార్గమెట్లా?

*

వేదాంతా చారిగారికి.

వ్యక్తిద్వేషాలు, అసూయలు, ఈర్ష్యలు మాకేమీ లేవు. మంచి సలహా యివ్వను నేమేముకోరేది. అంతే!!!

*

నచ్చనీ నచ్చకపోనీ!

ఒకవిద్యార్థి స్కూలు తీతాలకు పాయబడే ఒకరెడ్డినిగూర్చి యిలా వ్రాస్తున్నాడు.

"ఆరెడ్డిగారిచుట్టు పోయిన సంవత్సరంగూడా తిరిగి తిరిగి కాళ్లు ఆరిగిపోయినవి. ఈ సంవత్సరం గూడా మూడుసెలలనుండి విధి విరామంలేకుండా తిరుగుతూనే ఉన్నాను. ఈనాటికీ ఆతీగతీలేదు. చివరకు సహాయంలభిస్తదో? గత సంవత్సరం మాదిరి ఈసుక పోతుందో? గూడా తెలియదు. రేపు పదియిచ్చేదానికంటే యీదినం ఒక్కరూపాయి చేతులోపెడితే నమస్కారం జేసిపోతాము. ఇహనైనా తిప్పకుండా ఏదో ఒకటి తేల్చమని ప్రార్థన"

ఈవిద్యార్థికాదు ఎంతోమందిరెడ్డిగారు త్రిప్పడాన్నిగూర్చి చాలాకాలంగా అసంతృప్తి పడుతున్నారు. ఇకనైనా విద్యార్థులను సెలాగాలాలు త్రిప్పకుండా ఒకటిరెండు కోజుల్లోనే విసాపైసా తేల్చి కేయడంబాగు. ఈలా త్రిప్పినందున చివరయిచ్చిన పుణ్యంగూడా పోతుంది: కోపగించుకోక దీన్ని సత్సలహాగా తీసుకోమని మాకోర్కె.

*

యువకవి సన్మానం.

"విజయ వివాహం" కృతికర్త సిద్ధేన కొండలరావుగారికి జరిగిన సన్మానానికి, బలప్రదర్శనాలు జరిపిన యువకబృందానికిచ్చిన బహుకరణాలకు మాయాదరాభిమానా వీస్సలు.

*

సౌత్ ప్లేషల్‌లో విద్యార్థుల గలభా.

నెల్లూరు సౌత్ స్టేషనులో ఎక్కేదిగే విద్యార్థులు అనవసర గలభాజేస్తున్నారనీ స్టేషన్‌మాస్టరుకు లొంగరగలిగిస్తున్నారనే మున్నగు విషయాలు వ్రాస్తున్నాడొక పెద్దమనిషి.

నాయనలారా! ముందు మీరు డిసిప్లిన్ నేర్చుకోండి. పరులకు సేవ జేయడం తెలుసుకోండి. ఉత్తమ గుణగణాల సలవరచుకోండి. మాతృదేవతారాధన త్యాగనుమాలసేకరించండి. అంతేగాని యీలాటి చెడ్డపేరుకు అవకాశం ఇవ్వవద్దుసుమా!

*

హోటలుమోసం.

వెంకటగిరి నాగప్ప హోటలులో కొత్త వంగల్లు వాసి బెజవాడ రామచంద్రయ్య రు 180 లు దాచిపెట్టుకుంటే కాజేశారట హోటలుకీపర్లు.

దుర్వ్యాయాలకు నెల్లూరుకు డబ్బుదెచ్చి పట్టుబడియని ఈలాంటిసిపమాజే పెద్దమనుష్యుల్లారా! ఇకనైనా జాగ్రత్తగా ఉండండి భయంతో!!

*

పీరికెందుకు?

గూడూరు ఆడపిల్లకాయలబడి టీచర్లంతా గ్రహచారవశాత్తు క్రైస్తవ నాగరిక్షాలుగనే ఎర్పడ్డారు. వారు ప్రొద్దస్తం మతబోధ, పురాణ నిరసన, కాంగ్రేసు దూషణ చేస్తుంటారని ఒక విద్యార్థిని అన్నివ్రాస్తున్నాడు.

ఓ ఉపాధ్యాయినులారా! మీరద్యాటీ మీరు కేనుకొన్ని కాలంగడుపుకోకుండా మీకెందుకవ్వ యీఆధికప్రసంగం?

పిందులు.

కలెక్టరు సత్యనారాధక ట్రాన్సఫర్ సందర్భమున రేబాలదశయ్య ఒక టీపార్టీ యిచ్చాడట ఎ. సి. రెడ్డిగారొక పార్టీ యిచ్చాడట. ఎ. సి. రెడ్డి పార్టీకి జిల్లాబోర్డు ప్రెసిడెంటు, దశయ్య గూడ హాజరైనారట.

ఇందులో దశయ్యపేరుమాత్రం ఒమిట్ చేసి ఎ. సి. రెడ్డి; కోదండరామరెడ్డిగారలమాదమాత్రం కాంగ్రేసుకు రిపోర్టుపచ్చిందట.

ఇందుకు వాళ్ల సంజాయిషీ ఏమిటంటే? ఇది పబ్లిక్ ఫంక్షన్ కాదనీ, ప్రైవేటు ఫంక్షనని అంటున్నారు.

*

ఆవిషయాన్నిగూర్చి మేముబాగా ఆలోచిస్తే దశయ్యజేసింది ప్రైవేటుపంక్షనుకావచ్చునేమోగాని ఎ. సి. రెడ్డి జేసిందిమాత్రం ప్రైవేటు ఫంక్షన్ కాదని మాఅభిప్రాయము.

ఇది చేయడం ఎ. సి. రెడ్డితప్పు; ఈపార్టీకి వెళ్లడం దశయ్య, కోదండరామిరెడ్డిగార్లతప్పు.

మరిన్ని దశయ్య కుటుంబం యుద్ధనిధికి చందా యిచ్చింది. జిల్లాబోర్డు నెంబరు వెన్నెలకంటి గోపాలరావుగూడా యిచ్చినాడు.

కావున సారాంశంయిది! దశయ్య యుద్ధనిధికి చందా యిచ్చినాడు. కలెక్టరును టీపార్టీచేసినాడు. ఎ. సి. రెడ్డి యిచ్చిన టీపార్టీలో పాల్గొన్నాడు. కావున వీరిమీద మూడుచార్జీలున్నాయి, ఎ. సి. రెడ్డిటీపార్టీయిచ్చాడు. కోదండరామరెడ్డి ఆపార్టీలో పాల్గొన్నాడు. కావున వీరిద్దరిమీద ఒక్కొక్క చార్జీయున్నా ఉన్నవి.

ఈ నిషయాలు తప్పో ఒప్పో కాంగ్రేసు నిర్ణయించి తప్పు అయితే వారినంగుయిన్నా వీరల నడతనుగూర్చి వేరే ప్రయివేటు పుస్తకమొకటిపెట్టి దానిలో ఒక్కొక్కవ్యక్తికి ఒక్కొక్కషీటు పదలి ఆయావ్యక్తుల నడతల గూర్చి అప్పుడప్పుడు దానిలో నమోదుచేస్తూవస్తే వెనుక యీవ్యక్తులను భాగ్యవిధాతల పదవులకు నియోగించవలసివచ్చినప్పుడు ఆయావ్యక్తుల నడతలగూర్చి ఆలోచించడానికి ఆస్కారముంటుంది. ఆప్రైవేటు పుస్తకం సీలుజేసి జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంటు, సెక్రటరీ కస్టడీలో రహస్యంగా ఉంచితే బాగుంటుంది.

మున్ముందు కాంగ్రెస్ పక్ష కాసనసభ్యుడుగా, జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారానుద్దేసించే దశయ్య అధికారులసంబంధం హెచ్చుగా ఉంచుకొంటున్నాడు. దీనికి చట్టం యిష్టపడదేమో?

భగవాన్లు కేసు.

28 తేది డిఫెన్సు సాక్షులలో కొందరి విసారణ జరిగింది. తిరుగా నవంబరు 5 తేది వాయిదా.



జాగ్రత! ఆ కళ్లల్లో విషజ్వాలలు సుమా!!

సమాజ సంస్కారమనీ, సనాతన పునరుద్ధరణమనీ, మహిళాజనోద్ధరణమనీ యెంతోమంది ఎన్నో బురఖాలు తగిలించుకుని స్వార్థాశయాలను సఫలీకృతం చేసుకుంటారు. మహిళాజనోద్ధరణ పేరిట స్త్రీల శీలాన్ని ధ్వంసము చేయడమే యితని పని.

ఆ లేత హృదయాలు! ఈ విషపు చూపులకు మోసపోయినవా?

ఈప్రశ్నకు 'ధర్మపత్ని' యిచ్చే సమాధానం సమాజానికే వొక కనువిప్పు!



తారాగణం:

శాంతకుమారి, భానుమతి,

పెద్దాపురం రాజు, బేబీ లత్మి, హనుమంతరావు, కుటుంబరావు

SOLE DISTRIBUTORS

యుద్ధ డైరీ - * * * * *

25 తేది-

కొన్ని ఇటాలియన్ విమానములు జట్లు జట్లుగావచ్చి లండన్, కెంటు పట్టణాలమీదను, థేమ్సునదీ ముఖద్వారముపైనను దాడిచేసినవి. జర్మను విమానాలు ఇంగ్లండు సరిహద్దులపై బాంబులను వేసినవి. రాత్రి ఫ్రెంచికోస్తానుండి పెద్ద దూర ఫిరంగులు కాల్చబడెను. కొన్ని గుండ్లు డోవర్ పట్టణముపైపడి కొంతనష్టము గల్గించెను. జపాన్ విమానాలు బాంబులువేసి 'డెకాంగ్' నదిమీద వంతెనలను తెగగొట్టెను.

బ్రిటీషు విమానాలు 'కీల్' రేవుపై దాడిచేసినవి. హాంబర్గులోని విద్యుత్కేంద్రమూ, బ్రెమన్ కాక్స్, హావెన్ రేవులలోని వరమత్తుస్థానము, వివిధ ఆయుధ సామగ్రి తయారుచేయు స్థానాలు మొదలగునవి రాయల్ విమానదళానికి గురి అయినవి.

*

26 తేది-

ఇంగ్లండుపై జరుగబోవు వైమానిక దాడులలో మార్పుగల్గునను సందేహము. ఇటాలియన్ విమానములు పాల్గొనుట. జర్మనీవారు రాత్రిపూట ఇప్పుడు ఇంగ్లండుమీద బాంబులువేయుచున్నంత ఎత్తునుండి ఇటాలియనుల సహాయములేనిదే వేయలేరు. అందుచేత జర్మనీ మధ్యప్రాచ్యమునకు తరితీరి యుద్ధరంగములకు పంపుటకు ఆయత్తపరుచుచున్నది. కనుక ఇంగ్లండుమీద జర్మనీ దాడి చాలించుకొనినది అను అపఖ్యాతి రాకుండా చేయుటకునూ, బ్రిటిషు విమానములకు ఇంగ్లండులోనే పనికల్పించుటకునూ, ఇంగ్లండుపై దాడి విడలుపని ఇటలీకి ఒప్పగించియుండును. శుక్రవారము అనగా 25 వ తేదీ శత్రువిమానములు లండన్ మీద తీవ్రముగా గాయపడిరి. ఇద్దరు మరణించిరి. గురువారం రాత్రి రాయలు విమానదళం జర్మనీలోని హాంబర్గులో బాంబులు వేయుటవల్ల కొంతనష్టము కల్గినది.

*

27 తేది-

శనివారంనాడు లండన్ పై శత్రువిమానాలు మెరుపు వాయుదాడులను సాగించినవి. ఇంగ్లీషు ఛానల్ పైగా దూరఫిరంగులు కాల్చబడినవి. 4 శత్రువిమానములు కూలిపోయినట్లు అధికారరీత్యా ప్రకటింపబడింది. దుకాణములున్న స్థానంలో జనసమూహంపై ఒక బాంబుపడి 8 గురు మరణించిరి. టోబ్రూక్ పైన బ్రిటీషువిమానాలు దాడి సల్పినవని ఇటాలియన్ హైకమాండు ప్రకటించింది.

*

28 తేది:

రాయల్ విమానాలు జర్మనీపైజయప్రదంగా దాడులను జరిగిస్తున్నవి. జర్మనుల నావికా యంత్రాగారములు, విమానాశ్రయాలు బాగుగా నష్టపడినవి. సైనిక స్థానములు కూడ దెబ్బతిన్నవి. కీల్ నౌకా ఆవరణంపై తీవ్రమైన విమానదాడి జరిగినది.

*

29 తేది:

సోమవారంనాడు ఇంగ్లండుపైకి కొద్ది శత్రు విమానాలువచ్చి ఈస్టాంగ్లియాలోనూ, ఇంగ్లండు ఆగ్నేయ భాగంలోను బాంబులువేసినవి. ఆస్తికి నష్టం ఎక్కువగాలేదు. కొద్దిమంది గాయపడిరి. 2 జర్మను బాంబరు విమానములు ఒక ఫైటరు బాంబుకూలిపోయెను. క్రైస్తవ మతాధికార్ల సమావేశంలో ఓసవ్యగారుపన్యసించుచూ లండన్ లో 47 చర్చిలు చాలవరకు కూలిపోయెనని యూ ఇంకా అనేకములకు దెబ్బలు తగిలినవనియూ చెప్పారు. రాయలు విమానదళం జర్మనీపై దాడిసల్పినది. బ్రహ్మాండమగు ఆయుధ ఫ్యాక్టరీ మీద బాంబులుపడినవి. 28 తేది లండన్ యుద్ధ కార్యాలయంవారు చేసిన ప్రకటన ప్రకారం 42 వేల టన్నుల బ్రిటిషు యుద్ధనావ ముంచబడుటచే 45మంది మరణించిరి. 598మంది రక్షించబడిరి.

జీవనజ్యోతి.

జయాఫిలిమ్సువారి కృషిక్రమశా అభివృద్ధినందుతున్నందుకు ఈజ్యోతే నిదర్శనం. వారి ఫిలిములలోకి ఉత్తమంగా ఉంది.

మహానందలో మట్టిగొట్టి పోయిన కృష్ణవేణి అదృష్టరేఖ యిందులో పూర్ణిమా చంద్రికల్లాగ నవ్వుతున్నది.

ఇందులో కథావస్తువు ఎంతైనా ప్రజాసామాన్యాన్ని ఆకర్షింప తగింది. కాని డైరెక్టరు కొత్త వాడవటంమూలాన ఏమీ రుచించలేదు.

పాటగళ్ళలోను, సౌండులోను, లోపాలున్నవి. కథకు ఎన్నో అతుకులు. అసందర్భ ఘట్టాలు ఉన్నవి. రక్తిగట్టలేదు. చివరలో సుశీల నీటి ఉపద్రవాన్నుండి బ్రతకడంలో సమాప్తి జేస్తే బాగుండేది.

కృష్ణవేణి చాలాబాగుంది. సంగీతంగూడా ఘరవాలేదు. మహానందను చూచినకంటెలో యిది చూడడంవల్ల స్టార్ విలువ తగ్గుతున్న దేగాని నిజంగా కృష్ణవేణే అనుకున్నదానికంటె బాగుంది. మంచి డైరెక్టరుక్రింద మెరిగితే యింకా రాణిస్తుంది.

ఇకనైనా జయాఫిలిమ్సువారు మంచి డైరెక్టరును సంపాదించుకొంటే వారికృషి విజయవంతంగా ప్రసిద్ధిస్తుంది.

మాజీమంత్రి గోపాలరెడ్డిపై ఆంక్ష

మైసూరు శాసనసభకు ఎన్నికల ప్రచార సందర్భంలో ఉపన్యాసాలిస్తూ మాజీ మద్రాస్ కాంగ్రెస్ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మైసూరు రాజ్యంలో పర్యటన చేస్తూవచ్చినారు కాని కోలారుజిల్లాలో జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వువల్ల వీరిప్రచారానికి ఆటంకం వచ్చింది. చిక బల్లపూరు లేక దానికి 3 మైళ్ల సరిహద్దు లోపల గాని ఉపన్యాసా లివ్వకూడదని వీరితోబాటుగా అయ్యదేవర కాళేశ్వరరావు, కె చెంగల్రాయ రెడ్డి, సంపంగి రామయ్య ఇంకా ఇరువురిపయినా ఆంక్షవిధించబడినది ఈఆంక్షగడువు 15 రోజులు.

వార్తా సంగ్రహం

సుభాషబాబు శాశనసభ్యుడౌతాడు

ఢిల్లీలోని భారతకేంద్ర శాశనసభకు ఢక్కా డివిజన్ లోనుండి పోటీలేకనే కారాగారంలో నుండే శ్రీ సుభాషచంద్రబోసుగారు ఎన్నికోబడుదురని తెలియుచున్నది.

*

సుభాసుబాబు కేసువిచారణ

ఫిబ్రవరిలో కలకత్తాయందు అభ్యంతరకరమైన ఉపన్యాసము లిచ్చినందుకని సుభాష్ చంద్రబోసుగారిపై తేబడినకేసు విచారణ నవంబరు 23 వ తారీఖుకు వాయిదా వేయబడినది.

*

రంగాగారి అపీలు త్రోసివేశారు

గతమార్చి 20 వ తేదీన ఆచార్య రంగాగారు కాశీబుగ్గలో గావించిన ఉపన్యాసం కోసం రంగాగారిపై కేసు తేబడినది. క్రిందికోర్టులో నాల్గుమాసాలు శిక్షవిధించగా హైకోర్టుకు రంగాగారు అపీలు కేశారు.

హైకోర్టులోని న్యాయమూర్తి కె. పి. లక్ష్మణరావుగారు అక్టోబరు 23 వ తేదీన కేసును విచారించి, అపీలును త్రోసివేశారు.

*

గుంటూరు

విద్యార్థిసంఘ కార్యదర్శి ఆయిన కె. శ్రీరామమూర్తిగారిని 24 తేదీ డిఫెన్సు ఇండియా రూల్సు క్రింద పోలీసులరెస్టుచేసిరి.

విద్యార్థుల అసమ్మతి సమ్మె.

ఈతని అరెస్టుకు ప్రభుత్వ చర్యను నిరసిస్తూ పట్టణ విద్యార్థులందరూ 25 తేది సమ్మె జయప్రదంగా జరిపారు.

*

అవనిగడ్డ

దివి తాలూకా క్రిష్ణాపురం కాపురస్థుడు తుమ్మల వెంకటరామయ్యచౌదరిగారిని, బెజవాడ జాయింటు మేజస్ట్రేటు ఆర్డరు మీద అవనిగడ్డ పోలీసులు 26 వ తేదీ అరెస్టుచేసారు.

*

విడుదల

శ్రీ యన్. సుబ్రమణ్యం ఐ. సి. యస్. గారు నర్సాపురం జాయింటు మేజిస్ట్రేటు, తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కోసూరి సుబ్బరాజుగారి మీద పెనుగొండ సబ్ ఇన్స్పెక్టరుగారు పెట్టినకేసు 24 వ తేదీ విచారణ ప్రారంభించి 25 వ తేదీన ప్రాసిక్యూషన్ సాక్ష్యం నమ్మదగినదిగా లేదని కొట్టివేశారు.

*

నేటివార్తలు.

వైస్రాయి లిన్ లిత్గోగారి పదవి 1941 ఏప్రిల్ నుండి 1 సంవత్సరం పొడిగించబడింది.

*

అక్టోబరు తే 31 దీ జర్మన్ విమానాలు లండన్ పై బాంబులవర్షం మరల కురిపించాయి. రకరకముల ఆటలకు పుట్టినిల్లయిన "థర్ స్టన్ మ్యూజియం" పూర్తిగా నాశనమైంది. లీసెస్టరు స్క్వేర్ సినిమా పూర్తిగా ధ్వంసమైంది ఇంకా చాలాచాలా నష్టాలుగల్గినవట.

*

రాయలు వైమానికులు జర్మనీలో కొంతనష్టం గలిగించారట. "థర్ బర్గు" హార్బరుకు దెబ్బలు తగిలాయట.

*

బ్రిటన్ కు ఇంక 12 వేల క్రొత్తవిమానాలు కావలెనని అమెరికానడిగింది. దీనిని జాగ్రత్తగా పరిశీలించాలెనని రూజువెల్టు అన్నారు.

*

ఇటాలియనులు జిబ్రాల్టరులోని ఓడలను క్రొత్త ఉపాయాలతో టార్పిడో చేయాలని ప్రయత్నించారు. అది దైవవశాత్తుతప్పిపోయింది.

బరోడా ప్రజామండలి

సర్దారు పటేలుగారి గంభీరోపన్యాసం.

"ప్రపంచంలో నేడు నెలకొనియున్న భీభత్స సంగ్రామంలోనుండి, ప్రజాస్వామ్యం రక్షింపబడి బయటకురావాలె, లేకపోతే ప్రపంచం నాశనమైపోవాలె" నంటూ సర్దారు పటేలుగారు బరోడా ప్రజామండలి తరఫున కొత్తగా శాశనసభకు ఎన్నికొనబడిన సభ్యులకు ఉపన్యసించినారు. ఇంకాపటేలుగారిలాఅన్నారు. "ప్రజాస్వామ్యం కోసం కాంగ్రెసుసంస్థ, సంస్థాన ప్రజామండలి పోరాడుతున్నవి. ప్రజామండలిని సంస్థానంవారు చాలా ఇబ్బందులపాలు చేసినారు. సంస్కరణలు కొన్ని ప్రవేశపెట్టి, మళ్లీవాటిని ఎందుకు ప్రవేశపెట్టినామా అని చింతిల్లే ధోరణిలో వున్నారు. ఇప్పటికైనా సంస్థానాలకు కాంగ్రెసు శత్రువుగాదు ఆ విషయం సంస్థానాధిపతులు గమనించి కాలానుగుణ్యంగా ప్రవర్తించు కుందురుగాక ప్రజాసేవకులు ఓపికతో, దీక్షతో తమ కార్యకలాపాన్ని సాగించుకోవలెను.

నెల్లూరు బజారు ధరలు.

సవరు 1 కి		28-6-0
వెండి తు 1		0-10-3

ధాన్యం

మొలగొలుకులు పాతవి	పుట్టి 1 కి	84-0-0
కేసరివడ్లు	,,	55-0-0
ఈశ్వరకోరలు	,,	52-0-0
సజ్జలు	,,	72-0-0
జొన్నలు	,,	78-0-0
రాగులు	,,	75-0-0

బియ్యం రు.1-కి శేర్లు 6¼ మొదలు 6¾ వరకు

ది బెస్టు రబ్బరుస్టాంపు కంపెనీ, మదరాసు.

అన్నివిధములైన ఏక్ కుమార్ రబ్బరుస్టాంపులకు, ఫ్యాను బాడ్జిలకు, నేముప్లేటులకు, మీ ఆర్డర్లు మా ఏజంటుద్వారా యివ్వండి. నకాలమునకు చేసి యిచ్చెదము. లేనిచో డబ్బు వాపసు.

ఏజంటు:— సి. ఆర్. రావుసాహెబు,
37, వేమగంటివారివీధి - నెల్లూరు.

పల్లెటూళ్లు

తాణేదారుకు 50 ఎద్దుల పూరేగింపు

రాపోలు తాలూకా గోపాలపురం ఎస్టేటు తాణేధారు వేముగుంట సుబ్బారావు పంతులు వారు 4 సం॥ ప్రజారంజకంగా ఉద్యోగంచేసి సెలవు పుచ్చుకుంటున్న సందర్భంలో రైతులు 50 ఎద్దులరథంలో పంతులవారిని పూరేగించారట.

నిజంగా మంచివాడే కావచ్చుగాని గాంధి మహాత్మునంతటి మహాపురుషునికి జరపవలసిన ఆ మహోత్సవం తాణేదారుకు చేసినారంటే దానికి మేము ఆ రైతుగణాన్ని అభినందించడం లేదు. ఉచితజ్ఞత తెలియదనికూడా అంటాము.

★

పొదలకూరు

గత 20 తేది ఫలాని పలానివారు తప్పత్రాగి కొట్లాడుచూ ఆసుపత్రి మంత్రసానిమీద బడగా ఆమెకు దెబ్బలుతగిలాయి. పోలీసుగారూ, వారెవరో మీకు తెలియదా?

—పౌరుడు.

★

సూళ్లూరుపేట

నడీసాహెబు వీధిప్రక్కన మురుగుడుదిబ్బ వున్నందున దోమలబాధ అధికముగా నున్నది. భోజనాదివసతులకు కూడ భంగముగల్గుచున్నది. ఇరుగుపొరుగువారికిగూడ అదేగతి. హెల్తు ఇనస్పెక్టరు గారికి 5, 6 పర్యాయములు మనవి చేసుకొన్నా వారుగమనించలేదు. తక్షణం గమనించకున్న దోమల బాధలధికమై, జ్వరములు, ఏనుగకాలు, బృహత్తులు బలమౌతవి.

★

విజ్ఞానోదయమండలి.

ఈనెల 17 వ తేదిన సూళ్లూరుపేట బోర్డు స్కూలు పాఠశాలలో పైసంఘము నిర్మించుటకై సదరున్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకంఠం క్రిష్ణారావు బి. ఎ. ఎల్. టి. గారి అధ్యక్షతన సభ జరుపబడెను. మండలి ప్రధానోద్దేశము ప్రజలలోని జ్ఞానముదయింపచేయుటయే. పై మండలికి శ్రీకంఠం క్రిష్ణారావు, బి. ఎ. ఎల్. టి. గారు అధ్యక్షులుగను, కాకంగి రాజగోపాలగుప్త గారిని కార్యదర్శిగను, లవిశెట్టి వీరాస్వామి శెట్టిగారు గారు మరిముగ్గురు కార్యనిర్వాహక సభ్యులుగ నెన్నుకోబడిరి.

యాగంటి రామలింగం.

★

ఉదయగిరి తాలూకా

ప్రజలు జ్వరములతో బాధపడు తున్నారు. లక్షాచిల్లర జనసంఖ్యగల ఈతాలూకా వాసులకు 3 జిల్లాబోర్డు వైద్యశాలలు మాత్రమే వున్నవి. అవి అయినా అందుబాటులో లేవు. జిల్లాబోర్డు వారు వైద్యశాలల కిక్కడ్ కనీసధర్మముగా సహాయం చేస్తారని ప్రజలెదురు చూచుచున్నారు ప్రెసిడెంటుగారు దీనివిషయం శ్రద్ధవహించాలె.

—ఒకవిలేఖరి.

★

చెన్నూరు

చెన్నూరు గ్రామమునసబు తే 7-10-40 దీని ఆగ్రామంలో ఇకమీదట కాంగ్రెసుకు సంబంధించిన మీటింగులుకాని, ఉత్సవములుకాని, జరుపకూడదనీ, అట్లు జరిపిన ఎడల పైఅధికారులకు రిపోర్టు చేసెదననీ టాంటాం వేయించాడట.

★

కావలి వయోజనవిద్యాప్రచారసమితి, జమాఖర్చులు.

చందాలద్వారా జమ	రు 40 లు
యువజనసంఘవిరాళం	రు 5 లు
మొత్తం	రు 45 లు
అద్యాపన్నగా తీసుకున్నది	2-6-0
పలకలు, బలపాలు, వార్తాపత్రిక ప్రచారాలకు ఖర్చు—	22-15-0
ఇతరఖర్చులు	24-7-0
మొత్తం ఖర్చులు	47-6-0

జె. చంద్రశేఖరం,
జనరల్ సెక్రెటరీ.

ప్రభుత్వానికి రాజాజీసవాల్

మళ్లీ ఎన్నికలు పెడితే కాంగ్రెసుబలం తెలుస్తుంది.

శ్రీ సత్యమూర్తి గారి అధ్యక్షతన ప్రెసిడెన్సీ కాలేజివద్ద జరిగిన బహిరంగసభలో అక్టోబరు తే 28 దీన సి. రాజగోపాలాచారిగారు యీ విధంగా ఉపన్యసించినారు.

స్వేచ్ఛగా ప్రజలు యుద్ధఫండుకు చందాలిస్తున్నారు. కాంగ్రెసుయొక్క బలం నానాటికి క్షీణించి పోతున్నదని ప్రభుత్వం భ్రమపడుతున్నది. యుద్ధసమస్యమీద ఇప్పుడు ఎన్నికలువస్తే, ఎవరి బలం దేశంలో ఎంతవుందేదీ స్పష్టంగా తెలిసిపోతుంది. ఈ విషయంలో ప్రజాభిప్రాయాన్ని తెలిసికొని ప్రభుత్వం ప్రవర్తించవలెననే అసలు కాంగ్రెసుయొక్క వాదన....కాంగ్రెసు సంస్థకిప్పుడు యిదివరకటికంటె ఎన్నోరెట్లు ఎక్కువ బలంవచ్చింది...మనమంతా కాంగ్రెసును సంపూర్ణంగా బలపరచి, గాంధీజీ ఆజ్ఞానుసారం ప్రవర్తించుకోవలెను. లోకోత్తర పురుషుడైన గాంధీజీ ఆయురారోగ్యములకై మనమంతా ప్రార్థించవలెను.

కనిగిరి తాలూకా తోడవాడ గ్రామమునసబ్ కోర్టులో.

దావా నెం 2/1937 రు.

వాది:- గోళ్లకొండయ్య, తండ్రిరామయ్య, సాకిన కంబాలదిన్నె, (కనిగిరి తాలూకా)

ప్రతివాదులు.

1. చన్నం పుల్లయ్య, 2. చన్నం లక్ష్మయ్య తండ్రిపాపిరెడ్డి. సాకిన 1 & 2 రామాపురం, మజరా కొండారెడ్డిపల్లె ఉదయగిరి తాలూకా

యీ నెంబరుకు 1 వ ప్రతివాది కేరటికి వ్రాయించి యిచ్చిన కాగితం లెఖ్ఖ తాలూకు బాకీ రు 19-1-4 దావాదాఖలు తేదీ వరకు అయినవడ్డీ రు 5-2-5 జరిపి రు 24-3-9 రాబట్టు కొనుటకు వాది దావాదాఖలు చేసియున్నాడు. ప్రతివాదులకు యేదయినా ఆక్షేపణలువుంటే 1940 వ సంవత్సరం డిశంబరు నెల తే 9 ది పగలు 11 గంటలకు యీకోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవలయునని, తప్పినంతట వారల పరోక్షమందు విచారించి, తీర్మానించబడునని తెలుపడమైనది.

యిప్పగుంట వెంకటనర్సయ్య,
గ్రామమునసబ్.

50 సం॥లుగా ప్రఖ్యాతిచెందిన

మదనమంజరి మాత్రలు

ధాతుక్షీణత మలబద్ధకము, స్వప్న స్ఖలనము, వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి రక్తమును, వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహంకలిగించును. వెల డబ్బీ రు1

మదనమంజరి ఫార్మసీ,
(Z) 184 చైనా బజారురోడ్డు, మదరాసు.
నెల్లూరు: ఆర్యక్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.
కావలి : ఓరియంటల్ స్టోర్సు.

రైతు లోకం

రైతు రక్షణవారం

కడపజిల్లాలో ఏర్పాట్లు చురుకుగా సాగుచున్నాయి. ఈ నెల 27వ తేదీన కడపలో జిల్లా రైతునాయకులు సమావేశమై ఆం. రా. రైతు సంఘమువారు నిర్ణయించిన రైతురక్షణ వారము జయప్రదముగా జరుపుటకుగూర్చి ఏర్పాట్లు గావించిరి.

జిల్లాయందలి రైతుల యిబ్బందులన్ని విపులముగా విచారణ చేయుటకై యీదిగువ నిర్ణయించిన కార్యక్రమ ప్రకారము తాలూకాలలో పర్యటనము చేయబడును. గాన, రైతునాయకులు, సేవకులు, శ్రేయోభిలాషులెల్లరు కార్యక్రమ ప్రకారము ఆయా ప్రదేశములలో విచారణను జయప్రదముగా జరిపి యాత్రజరుగు రోజు నాటికి కడపకు దయచేయ ప్రార్థితులు.

కార్యక్రమము

3-11-40, 4-11-40 సిద్దవటం తాలూకాపర్యటనము, 5-11-40 ప్రొద్దుటూరు పర్యటనము, 6-11-40, 7-11-40 జమ్మలమడుగు తా॥ పర్యటనము, 8-11-40, 9-11-40 పులివెందుల పర్యటనము, 10-11-40 కడప తాలూకా పర్యటనము, 11-11-40 బద్వేలు, 12-11340 పగలు 2 గం॥ కడపలో జిల్లారైతుసంఘ కార్యవర్గ సమావేశము. 13-11-40 పగలు 2 గంటలకు యాత్ర ప్రారంభోత్సవము.

నై. ఆదినారాయణరెడ్డి,
జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు.
కె. రంగారెడ్డి,
జిల్లా రైతుసంఘాధ్యక్షుడు.

★

పులివెందుల

పులివెందుల తాలూకా రైతుసంఘ కార్యాలయ ప్రారంభోత్సవము అక్టోబరు 26 తేదిన శ్రీ బాలిరెడ్డి గారిచే జరుపబడినది. రైతు గాయకుడు అప్పారావుగారిచే రైతు పతాకోత్సవము గావింపబడినది. పిమ్మట తాలూకా రైతుసంఘ అధ్యక్షుడగు ఆర్. బి. రామలింగారెడ్డిగారుపన్యసించిరి.

చిన్నదండ్లూరులో రైతుఉద్యమం.

కడపజిల్లా రైతుసంఘమువారి ఆదేశ ప్రకారము జిల్లారైతుసంఘ సభ్యులు రైతుఉద్యమాభిమానులునగు వై. వెంకటనారాయణరెడ్డి, వె. వెంకటసుబ్బారెడ్డిగారలు సున్నపురాళ్లపల్లె, పెద్దదండ్లూరు, యిల్లూరు వగైరా గ్రామాదులకుపోయి ప్రస్తుతరాజకీయములను గురించియూ, కాంగ్రెస్ రైతుఉద్యమాలను గురించియూ, రైతుసంఘములను స్థాపించుటకుగల కారణముల గురించియూ, బహిరంగసభలలో ఉపన్యసిస్తూ రైతుసంఘాలను స్థాపించుటకు తీవ్రకృషి చేయుచున్నారు.

★

రైతుసంఘాల స్థాపన.

ఆం. రా. రైతుసంఘ కార్యదర్శి చేగిరెడ్డి బాలిరెడ్డిగారు రాయలసీమలో పర్యటనము చేయుచున్నారు. 20 వ తేదీ అనంతపురం రైతుసేవకుల సమావేశంలో ఉపన్యసించారు. జిల్లా రైతుసంఘమెన్నుకోబడినది. దానికి అధ్యక్షులు ప్రతాపగిరి శాంతమ్మగారు, కార్యదర్శి గొట్టిపాటి సుబ్రాయులు, రైతురక్షణ యాత్రలకు పలుయేర్పాట్లుచేసిరి. రైతుసంఘ సభ్యులను చేర్పించుటకు తీర్మానించిరి. తుంగభద్రా ప్రాజెక్టును కోరిరి. సభ విజయవంతంగా జరిగింది.

తరువాత బాలిరెడ్డిగారు బళ్లారిజిల్లాకు వెళ్లిరి. రేకట్లలో వర్కింగుకమిటీ మెంబరైన రామిరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో మాట్లాడిరి. మందసా రైతులను, రంగా తదితర నాయకుల విడుదలను కోరిరి. కరవునివారణచట్ట మార్పును వాంఛించిరి.

★

పొన్నేరితాలూకా రైతుమహాసభ.

అరణీయందు, పొన్నేరితాలూకా రైతుమహాసభ 30 తేదీ జరుగును. శ్రీ ప్రకాశంపంతులు ప్రారంభోత్సవం జరిపెదరు. ఇ. వేణుగోపాలరెడ్డిగారు అధ్యక్షత వహింతురు. టి. యస్. మూర్తి గారు పతాకోత్సవం జరిపెదరు.



ఒకసారి "వెల్‌కమ్" బీడీ త్రాగిచూచిన దానిసువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు—

ఉచితము.

మీరు గనోరియా (సెగ లేక పచ్చ కాక) అను వ్యాధి నుండి బాగుపడవలచిన మాచే వ్రాయబడిన:

"సెగరోగము"

అను పుస్తకమును చదువుడు. మీరు కార్డు వ్రాసిన తక్షణమే సుందరమగు పుస్తకము ఉచితముగా పంపెదము.

గనోరియా లేబరేటరీ,
నెల్లూరు.

రేడియో మార్టు

(కోమలవిలాస్ ఎదుట)
ట్రంకురోడ్డు, నెల్లూరు.

గవర్నమెంటు సర్టిఫికేట్లుపొంది, అనుభవముగల రేడియో నిపుణులచే అన్నిరకముల రేడియోసెట్లు రిపేరు చేయబడును. క్రొత్త రేడియోలు, వాటిసామానులు ప్రోగ్రాం పుస్తకాలుకూడ సరసముగా దొరుకును.

కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: సెటలాను ఉచితం బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు కె. వి. రెడ్డి, గోపాలపురం, తా॥ నె॥ జిల్లా

నమ్మ - నమ్మకపో?

బదనికల ప్రభావము

3

మంగబదనిక మఘానక్షత్రాన తెచ్చి చేతవుంచు కుంటే సర్వజనవశ్యం. భూతోచ్చాటన.

★

ఉలిందబదనిక అమృతసిద్ధియోగాన తెచ్చి చేతవుంచుకొంటే కన్న గానికి వస్తువులు కాన వచ్చును. రాజస్త్రీ వశ్యం. సర్వజనవశ్యం. సం కెళ్ళు వూడిపోవును.

★

వేగేడుబదనిక మూలానక్షత్రాన తెచ్చి చేత వుంచుకుంటే త్రిలోకవశ్యం. చేలోపాతితే మృగాలు రావు. దొంగలు పట్టుబడుదురు.

★

గంగరావి బదనిక కర్కాటక సంక్రాంతి నాడు దెచ్చి చాతఉంచుకుంటే పరవపోట్లాట గెలుచును, స్త్రీ అడిగినవస్తువులు యిచ్చును.

★

గారబదనిక అమృతసిద్ధి యోగాన తెచ్చి చేత వుంచుకుంటే అన్యుల దారి స్తంభన. మారుమేను అవును తాను గెలుచును. సమస్త జీవాలకువాకట్టు.

★

మారేడుబదనిక మఘానక్షత్రాన దెచ్చి చాత వుంచుకుంటే సర్వకార్యసిద్ధి. అగ్నిదారస్థంభన. ఆవుపాలతో నూరి త్రాగితే గొడ్రాలికైనా బిడ్డలు కలుగును.

★

వెలుగుడు బదనిక అమృతసిద్ధి యోగానదెచ్చి చాతవుంచుకొంటే అందరు తనకు అణగియుం దురు. అగ్నిస్థంభన - మోహస్థంభన.

★

తక్కలి బదనిక అమృతసిద్ధి యోగానదెచ్చి చాతవుంచుకుంటే సకలజనవశ్యం. పంటలు పా డవ వచ్చును.

★

పత్తిబదనిక పునర్వసునక్షత్రానదెచ్చి చాతవుం చుకుంటే సకలజనవశ్యం. అదృశ్యకరణి.

★

చీకిబదనిక అమృతసిద్ధియోగానదెచ్చి చాత వుంచుకుంటే ముల్లు మానును. దొమ్మి పోట్లాట గెలుచును. తనకు జయం.

★

తెల్లవద్దిబదనిక వుత్తరాషాఢా నక్షత్రాన దెచ్చి చేతవుంచుకొంటే కోరలుగల జీవాలకు వాకట్టు. భూతాలకు వాకట్టు.

★

వావిలిబదనిక వుత్తరాషాఢ నక్షత్రానదెచ్చి చాతవుంచుకొంటే భూతాలు-పాములకు వాకట్టు. సర్వలోకవశ్యం. ఎందదూరం నడిచినా కాళ్లు నొవ్వవు. సంకెళ్లబంధాలు వూడిపోవును.

★

గోరింట బదనిక కృత్తికా నక్షత్రానతెచ్చి చాతవుంచుకొంటే కోరలుగల జీవాలకు వాకట్టు.

★

చేకొడికె బదనిక అమృత సిద్ధియోగానదెచ్చి చాతవుంచుకొంటే దేహము విషమైనాదెగును.

★

చింత బదనిక మృగశిరా నక్షత్రానదెచ్చి చేతవుంచుకొంటే, పాలల్లో త్రాగితే అదృశ్య కరణి.

★

మోదుగ బదనిక భరణీ నక్షత్రానదెచ్చి చాత వుంచుకొంటే అష్టైశ్వర్య కరణి.

★

నల్లవద్ది బదనిక ఆచెట్టుకు ఉత్తరంగా పారిన వేరు ఆదివారంనాడు హస్తానక్షత్రానదెచ్చి కత్తె ఆవుపాలతో నూరి తిలకమిడిన అదృశ్యకరణి అంజనంగూడా.

★

ఉసిరిక బదనిక రేవతీ నక్షత్రానదెచ్చి నూరి తలకు బూసుకొంటే బాగా వెంట్రుకలు వచ్చును ఇదిపాలతో నూరితలకు బూసుకొంటే తలనరవదు.

★

మామిడి బదనిక జ్యేష్టనక్షత్రానదెచ్చి సందిట కట్టుకొంటే రాజవశ్యం. ఇది పుష్యమీ నక్షత్రానదెచ్చి సందిట కట్టుకొంటే జూదంలో గెలుపు. మూడు ముట్లకుయిస్తే గర్భ ంనిలుచును. (చప్పిడి పథ్యము)

★

నవ్వులు.

—జి. మాల్యాదిరాజు

బడిపంతులు:- వొరేనా నాయనా భూగోళ మెట్లుం టుందిరా?

పిల్లవాడు:- గుండ్రముగా నుండునండీ!

పంతులు:- దేనివలె?

పిల్లవాడు:- నీతలకాయవలె?

★

ప్లీడరు:- అన్నిటికి లెక్క చెప్పావు గాని, పిగతా మూడువేలు యెలా ఖర్చుచేశావు.

ఇకా సాల్వెంటు:- అదియెలాగో ఖర్చుఅయిందండీ?

ప్లీడరు:- అన్నిటికి లెక్క వ్రాశావు దానికెందుకు వ్రాయలేదో మర్యాదగా చెప్పండి. ఎం దుకిచ్చావో? యేం చేశావో?

ఇకా సాల్వెంటు:- అమ్మల కివ్వరికి ఇవ్వలేదండీ వకీల్లకే ఇచ్చియేశాను.

★

కుమారుడు:- నాన్నా రామంగారి యింట్లో పిండి వంటలు చేస్తున్నారెందుకే?

తండ్రి:- వాళ్ల అమ్మమ్మ చనిపోయినదిరా. ఖర్మకురా?

పిల్లవాడు:- మన అమ్మమ్మ చచ్చిపోదెప్పుడే?

ఏడుకొండలవాడ!

ఏడు కొండల మీది
కెనురంగ లేర
ఏడుపుల్ చెడకని
ఈవె దిగిరార ॥ఏ॥

మూడు నదుల స్నాన
మొనరింపగలాల
నీకేలు వాకొసగ
నీవె దిగిరార ॥ఏ॥

వేణువును పూరింప
వెలుగిడి నా నాథ
వేవేగ నాప్రోల
కీవె దిగిరార ॥ఏ॥

జి. వేణుగోపాలనాయుడు.

కర్నూలుజిల్లా గ్రామోద్యోగసంఘం.

కర్నూలుజిల్లా గ్రామోద్యోగుల సంఘానికి జి. సుబ్బరామిరెడ్డిగారు అధ్యక్షులుగను, కరణం సోమసుందర్రావుగారు కార్యదర్శిగను, కరణం సుందరరావుగారు సహాయ కార్యదర్శిగను, తాలూకాకు ఇద్దరుకార్యవర్గ సభ్యులప్రకారం ఎన్ను కోబడిరి కొన్ని తాలూకాలకు రెండుఖాళీలున్నవి.




సకలుమందులను చూచి
మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి
జెందిన దివ్యామృతము



అమృతాంజనము



తామర మందు
సకలవిధములైన చర్మ
వ్యాధులను రెండేపూతలతో
నిర్మూలము చేయును



ఆం. రా. గ్రామోద్యోగీయుల మహాసభ.

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల మహాసభ 15 వ తేదీ మహావందివేత్రమున జరుపబడెను. టి. ప్రకాశంపంతులు సభానం ప్రారంభించిరి. గుంటూరు జిల్లా పెదపులిదర్రు గ్రామమునసబుగారను కొన రాజువెంకటరత్నంచౌదరి సభకధ్యక్షత వహించిరి.

ప్రారంభోపన్యాసం ఈ క్రిందివిధంగా టి. ప్రకాశంపంతులు గావించాయ.

పూర్వకాలంలో మనదేశంలో గ్రామభూములన్నియూ సాముదాయకముగా వ్యవసాయము చేయబడుచుండుటచే గ్రామస్థు లెల్లరునూ సుఖముగా నుంటుండిరి. ఆదివాళ్లో ఆకలితో అలమటపడువారులేరు. గ్రామస్థులందరూ ఐకమత్యం గల్గివుండిరి. గ్రామములోని విభేదాలను గ్రామపెద్దలే పరిష్కరించుచుండిరి. ధర్మశాస్త్రశిక్ష ప్రభుత్వమువకిప్పటలసిన కిస్తును చెల్లించి మిగత ధనాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుచుండిరి. గ్రామములన్నియూ స్వయంపోషకములై ఇతరదేశముల వుత్పత్తి వస్తువులమీద ఆధారపడవలసిన అవసరము లేనుండెను. పన్నుల భారముచేత, కోర్టులందు తగువులు, అందులకు ప్రోత్సహించు ప్లీడర్లచేతనూ, గ్రామస్థులు పెక్కు ఇడుములు బడవలసివచ్చెను. గ్రామ ప్రజాభ్యుదయము నిర్లక్ష్యమొనర్చబడెను. కొద్దిపాటి ఉద్యోగాపేక్షతో మతతగవులు పెంపొందింపబడెను. గ్రామపరిశ్రమలు నశించెను. గావున ఇట్టిపరిస్థితులందు గ్రామపునర్నిర్మాణమునకై కృషి సలుపవలసియున్నది. దేశాభిమానము స్వదేశీవస్తు అభిమానమును గూర్చి మనం జపాన్ దేశీయులనుండి ఎక్కువగా నేర్చుకొనవలసియున్నది. ఆదేశ ప్రజలు హిందూదేశంనుండి పంపబడిన నూలువస్త్రాలు ధరించక అచ్చటి చెట్లనారతోనే నేసినవస్త్రములనే ధరింతురు. అట్లు ధరింపనివారిని ప్రభుత్వము శిక్షించును. వారిని సంఘమున హీనముగా జూతురు. ప్రతి గ్రామమున్నూ స్వయంపోషకమై దానివ్యవహారములు ఆగ్రామమందలి ప్రజాప్రతినిధులే పరిపాలించి గ్రామఆదాయమునసమానులుచేసి ఆవసరములకువ్యయమొనర్చుటకు అధికారులైయుండవలసియున్నది. పూర్వకాలమున అట్టి పద్ధతియే వుండెను. అను విషయములగూర్చి ఉపన్యసించిరి.

గ్రామపంచాయతీ స్కీమునందుగ్రామోద్యోగుల తొలగించికొందరు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమింతురనుటనిజమేనాని అనికొందరు ప్రతినిధులు శంకింపగా శ్రీ వంతులునవ్వి, అట్టిఅపోహలపనిలేదనియూ, తమపంచాయతీ స్కీమునందు గ్రామమునసబు కరణములను గ్రామపంచాయతీ యందుండి వాటి కార్యనిర్వహణకు బాధ్యత వహింతురనిచెప్పి, వారిని తొలగించుట నిజముగాదనిరి.

తీర్మానములు.

రానున్న గ్రామపంచాయితీ బిల్లునందు గ్రామోద్యోగులను ఎన్ను ఆఫిసియో మెంబర్లుగానూ, ఎగ్జిక్యూటివ అఫీసర్లుగానూ, నియమించు ఏర్పాట్లు గావించవలసినదనియూ, గ్రామోద్యోగులు స్థానికసంస్థల ఎన్నికలకు నిలవరాదను ప్రభుత్వపు శాసనాన్ని రద్దుగావించ వలసినదనియు, ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానించిరి.

గ్రామోద్యోగుల వుద్యోగములకు సంబంధించి నట్టియువారి మిస్సల్ హక్కులకు సంబంధించి నట్టియు, ఇతరకొన్ని తీర్మానములు గావింపబడెను.

నూతన కార్యవర్గం.

జి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగను, కొప్పరాజు వెంకటరత్నం చౌదరిగారు ఉపాధ్యక్షులుగను, ఎన్నుకోబడిరి.

నెల్లూరుజిల్లాకు ఒక స్థానమును, చిత్తూరుకు 2, విశాఖపట్నంజిల్లాలకు 2 స్థానములును, ఖాళీ చేయించబడినవి.

శ్రీ రామయోగిగారి జన్మోత్సవము.

కృతజ్ఞత.

మొన్నటి జయంత్యుత్సవ కార్యక్రమముల నిర్వహణ జయప్రదముగ జరుపుటకు మాకు సర్వవిధముల తోడ్పడి సహాయము చేసిన సహృదయులకు భక్తులు అభిమానులు అందరికి మాహృదయపూర్వక వందనములు.

—పొణకా కనకమ్మ.

జయంతి జిమా ఖర్చులు.

జమలు

విరాళాల వల్ల	327-4-0
పూజసమయాన దక్షిణలు	1-2-0
మిగిలినసామానుల అమ్మకంవల్ల	6-4-6
కనకమ్మవల్ల అడ్వాన్సు	36-3-1
	370-13-7

ఖర్చులు.

అన్నదానం వగైరా	200-7-7
ప్రయాణఖర్చులు	41-12-6
వస్త్రదానం పనివాండ్లువగైరా	35-7-6
పాత్రసామాను వగైరా	25-14-9
చిరిచాపలు	3-15-6
పోస్టు	20-10-6
ఆమ్మకర్చులు	19-5-9
లక్ష్మీపూజ	7-6-6
లైట్లు	10-14-0
భజన	1-0-0
నేమనరి	1-3-0
ఆశ్రమ రిపేరి	1-0-0
ఫోటో	1-12-0
	370-13-7

బియ్యం.

అన్నదానమునకు 1 పుట్టి 14 తూములు 2 ముంతల బియ్యం వసూలు అయి అన్నదానమునకు ఖర్చుఅయినది.

ఇతరసహాయాలు.

సి. కుమారస్వామి నాయుడు ఆండ్ సన్సు ప్రొప్రయిటరు పద్మనాభనాయుడుగారు ఉదారహృదయంతో స్వామివారి జీవిత చరిత్ర అంగ్లములో ఆర్టుపేపరులో 500 పుస్తకాలు మామూరు 150 ల విలువగల ముద్రణాకార్యము ఉచితముగ జేసియిచ్చిరి.

గురుదేవుడు అను తెలుగు పుస్తకాలు వెయ్యి ప్రతులు ముద్రించుటకు ప్రత్యేకముగా రు 125 లు కొందరు విరాళముగ నిచ్చినారు (ఇయర్ మార్కు చేసినది)


డాక్టరు కేరిగారు రు 10 లు. విలువగల ఆహ్వానపత్రాలు ముద్రించి యిచ్చినారు.

కట్టమంచి చంద్రశేఖరరెడ్డిగారు జయంతికి భోజన పాంబారములు ఉచితముగ పాడిజేసి యిచ్చిరి.

మువగాల రాజిగారు జయంతికి పుష్పహార ముల మద్రాసునుండి పంపిరి.

పైవిధంగా ఉదారహృదయంతో సాయం జేసిన వారలకు మాహృదయపూర్వక వందనములు.

పొణకా కనకమ్మ,
శ్రీరామాశ్రమం.
అన్నారెడ్డిపాళెం.









* హితోక్తులు *

కోకిలకు స్వరము, స్త్రీలకు పాతివ్రత్యము, కురూపికి విద్య, సినీమా స్టార్లకు సిఫార్సు రూపాన్ని న్నను.

*

నదులు తమజలమును తాము త్రాగవు. వృక్షములు తమఫలములను తాము భుజించవు. మేఘములు తమ జలముయొక్క లాభములతాము అనుభవించవు. ఇవన్నీ పరులకోసమే.

*

పక్షులకు ఆకాశంలో బలం, చేపలకు నీటిలో బలం, కొండెగాండ్లకు నాలుకలో బలం నగరి పిల్లకాయలకు దేవిడీలో బలం.

*

తేలుకు తోకయందును, ఈగకు శిరస్సునందును, పాముకు కోరలయందు, కరణానికి కలమందును, జమీందారీపాలనలో అంతటను విషముండును.

*

పుస్తకములో ఉన్న చదువు, పరులచేతికిచ్చిన ధనము, వెంకటగిరి ఎస్టేటులోఉన్న భూములు అక్కరకు రావు.

*

నాధుడులేని కార్యము, బాలురకు - స్త్రీలకు- ఉన్మత్తులకు - ఆనేకులకు ఆధిపత్యమిచ్చిన కార్యములు, సరియైన దివానులేని ఎస్టేటు చెడిపోవును.

*

అభ్యాసాన్నిబట్టి విద్యవచ్చును కర్మనుబట్టి బుద్ధిగలుగును. ఉద్యోగాన్నిబట్టి ఐశ్వర్యము వచ్చును. భాగ్యాన్నిబట్టి ఫలంగలుగును. ఎస్టేట్ల వరుమానాన్నిబట్టి అహంకారం వృద్ధియగును.

*

వృక్షములకు వసంతఋతువు యౌవ్వనము, పురుషులకు ధనము యౌవ్వనము, స్త్రీలకు సౌభాగ్యమే యౌవ్వనము, పండితులకు విద్య యౌవ్వనము, ఎస్టేటుద్యోగులకు లంచమే యౌవ్వనము.

*

సముద్రమున వర్షించుట, ఆకలి లేనివానికి అన్నముపెట్టుట, ధనవంతునికి దానము చేయుట, వెంకటగిరి ఎస్టేటుకు మెంబరు పెట్టుకొనుట నిష్ప్రయోజనములు.

*

దొంగలకు శిక్షించుట దండనము, తోట్టుకు గౌరవించుట దండనము, భార్యకు శయ్యకు రానీయకుండుట దండనము, మిత్రునితో మాట్లాడకుండుట దండనము, జమీందార్లకు ఎస్టేట్లను తొలగించుట దండనము.

*

ఋణమును ముంచిపోయిన తండ్రి శత్రువు, వ్యభిచారిణియైన తల్లి శత్రువు, రూపవతియైన భార్య శత్రువు, విద్యలేనికొడుకు శత్రువు, హితవు చెప్పెడు మిత్రుడు వెంకటగిరికి శత్రువు.

*

ఇంటివద్దకు, పుణ్యక్షేత్ర దర్శనానికి, గర్భిణి స్త్రీల మాటకు, వృద్ధసేవకు, బాలురకడకు, రాజ సమ్ముఖానికి, గురువుల సన్నిధికి, వెంకటగిరి పేష్కారువద్దకు ఉత్త చేతులతో పోరాదు.

*

సంగీతము పాడునప్పుడు, వాయిద్యము వాయించునప్పుడు, నాట్యమాడునప్పుడు, శత్రువులతో పోరునప్పుడు, భోజనము చేయునప్పుడు, వ్యవహారమాడునప్పుడు, జమీందార్లు చేసిన దుండగాలు చెప్పుకొనునప్పుడు సిగ్గువిడిచిన సుఖము కలుగును.

*

కులహాని గల్గునప్పుడు దాని మూలకారకుడైన వానిని, గ్రామహాని గల్గునప్పుడు అందుకు హేతుభూతమైన కులమును, దేశహాని గల్గునప్పుడు దాని కారణమైన గ్రామమును, తనకుపద్రవము వచ్చినప్పుడు తానున్న భూమిని, అధికారయుతుడైన మంత్రి వచ్చేవరకు తక్షణం వెంకటగిరి ఎస్టేటును విడువవలయును.

*

యాచించవచ్చిన అతిధి, బాలుడు, ఆశబడును రాజు, అల్లుడు, వెంకటగిరి ఉద్యోగి, ఈ 6 గురున్నూ వుండిలేములు ఎరుగరు.

*

కోరగాని స్నేహితుణ్ణి, కోరగాని దేశాన్ని, కోరగాని బంధువును, కోరగాని పెండ్లాన్ని చెప్పకుంటే వినేదిక్కులేని వెంకటగిరి ఎస్టేటును తక్షణం వదలిపెట్టవలెను.

*

ప్రజలు చేసే పాపాన్ని రాజు పొందును. రాజు చేసే పాపాన్ని మంత్రిపొందును. మంత్రిచేసే పాపాన్ని లీగలు అడ్వైజరు పొందును. లీగలు అడ్వైజరు చేసే పాపాన్ని దేవుడు పొందును.

సింధురాష్ట్రంలో దౌర్జన్య నిర్మూలన

రాష్ట్రలీగు అధ్యక్షునికి గాంధీ జవాబు.

సింధు రాష్ట్రంలోని దౌర్జన్య విషయమై సింధురాష్ట్రీ ముస్లింలీగు తీర్మానాన్ని గాంధి మహాత్మునికి పంపుతూ సర్. అబ్దుల్లా హరూన్ (రాష్ట్రముస్లింలీగు అధ్యక్షుడు) గారు వ్రాసిన జాబునకు జవాబిస్తూ గాంధీజీ ఇలా వ్రాశారు.

"నేను ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా సింధు రాష్ట్రంలో స్నేహవాతావరణాన్ని ఏర్పర్చడానికి మీకు సహాయ పడుతాను. కాబట్టి ముస్లింలీగు హిందూసహకారాన్ని కోరుతూ చేసిన తీర్మానానికి నేను చాలా ఇష్టపడుతున్నాను."

బెజవాడ రైల్వేపనివారల అసమ్మతి సభ.

అసిస్టెంటు జిల్లాఆఫీసరు ఒక అప్రెంటిస్ ఫైరుమెనును కొట్టినందుకు అసమ్మతి తెల్పుటకై రైల్వే పనివారలసంఘ యాజమాన్యమున రైల్వే పనివారలసభ జరిగినది. అధ్యక్షులు కామ్రేడ్ పి. యస్. రాజాగారు. ఆసభలో ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

ఎ. యల్. ఒ. గారు అనవసరంగా ఫైరుమెనును కొట్టినందుకై మాయొక్క అసమ్మతిని తెల్పుతూ, ఏమరత్తులు లేకుండా ఆ ఆఫీసరు వెంటనే క్షమాపణ కోరుకోవాలని ఈసభవారు హెచ్చరించుచున్నారు. అపనివాడు తనకష్టాన్ని నివారించుకొనే విషయంలో మేమందరమూ అతనికి తోడ్పడుతాము.

2. పనివారలలోనున్న అసంతృప్తిని తొలగించాలంటే ఆ ఆఫీసరును అధికార్లు వెంటనే బదలీ చేయాలె.

రు 5000 బహుమతి

24 గంటలలో మీరు యౌవనులు కావచ్చును

"గోల్డన్ పిల్సు" అత్యద్భుతమైన శాస్త్రపరిశోధన, దీనిని సేవింప మొదలుపెట్టిన 24-48 గంటలలో నే 15-30 సం॥ చిన్నవారగుదురు. ఆశ్చర్యమును కలిగించునట్టి దేహదార్ఢ్యము, శక్తి ఏర్పడును. నిస్సత్తువ, నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నరముల పటుత్వము తగ్గుట, చెడు రక్తము ప్రబట్టకపోవుట చిరాకు, మానసిక శారీరక బలహీనత మున్నగువాటివలన మీరు బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశ పుట్టును. ప్రసిద్ధిగాంచిన ఈ మందు మీకు యౌవనపటుత్వమును, శక్తిని చేకూర్చును. దీని అద్భుత ప్రభావమును శీతలకాలములో మొక్కలపైనను, చెట్లపైనను వాడిచూచిరి. వాడిన ఆకులుకూడా మళ్లీ మామూలు సహజమైన రంగుకు వచ్చినవి. ఇది నరముల పటుత్వము చేకూర్చును. వారములో 5-20 పౌనులు తూనిక హెచ్చును. నెరసిన వెంట్రుకలు శాశ్వతముగా నల్లబడును. వృద్ధులకు సహజమైన క్రొత్త దంతములు వచ్చును. చర్మమునకు కోమలత్వము ఏర్పడును. ముఖలావణ్యము అధికమగును. సౌష్టవము నాటికి నాటికి అధికమగును. యౌవనములో నున్నప్పుడుండు ముఖవర్చస్సు, లేతప్రాయపు కోమలత్వము మృదుత్వము ఏర్పడును. వెంటనే "గోల్డన్ పిల్సు" సేవింప మొదలిడుడు. దానిగుణము మీకే తెలియును. మందు సేవించుటకు ముందు మీతూనిక తెలిసికొనుడు. అద్దములో శరీరకాంతిని చూచుకొనుడు. వారము దినములైన తర్వాత మళ్లీ అద్దములో చూచుకొని "రైరాగిబిచ్చా" ప్రభావముగమనింపుడు.


"దిగంబరము" బాగుగా వాడుకలోనికి తీసుకొని వచ్చుటకుగాను కొంతకాలము వరకు సీసా ఖరీదు రు. 3/- దీని అసలు ఖరీదు సీసా రు. 15/- కొన్నాళ్లయిన తర్వాత అసలు ఖరీదు చార్జి చేయబడును. ఇట్టి అద్భుతములకు జీవితములో బహుకొద్ది అవకాశములే వచ్చుచుండును. నేడే ఆర్డరు చేయుడు. రేపటికి ఆలస్యము కావచ్చును.

హెచ్చరిక:— మా అద్భుత పరిశోధనలో ప్రభావములేదని ఋజువు చేయు శాస్త్రజ్ఞునకు, వైద్యునకు, లేక మరెవరికి రు. 5000 రొక్కము బహుమతి యొసంగబడును. క్యాటలాగివ్వబడును.

అధయం అన్ని ఋతువులలోను, అన్ని కాలములలోను, స్త్రీపురుషులు, పిన్నలు పెద్దలు అందరూ వాడవచ్చును. 60 మాత్రలు రు. 5/-

డా. ఎ. సాంబమూర్తి, చికాకోలు.

ట్రేడ్ మార్కు



రిజిస్టరు 2480

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణీ డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, దుర్వాతం, చచ్చు, తిమ్మెర్ల కుదిర్చి కోట్లకొలది జనులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచమంతటను ప్రసిద్ధి చెందినది. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

యితరులు యిదేపేర్లు పెట్టుకొని మోసగించుచున్నారు గనుక ఫోటో ట్రేడ్మార్కు గమనించిచూడుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
183 కాకర్లవారివీధి, నెల్లూరు.

మోసపోకుడు.




చూచి కొనుడు.

అనేకాంగ్లాయుర్వేద డాక్టరు లామోదించిన
వైద్యం పెంచల నారసింహుని
పెంచల్సు చర్మరంజని (రిజిస్టర్డు)
ఇత్యాది ఒక్కపూతలో తామర, తీట, గజ్జి, ఎంగిలిచిడుము, కరిపాణి, చెలిదిగుల్లలు, కాళ్ల పగుళ్లు దురదపాడలు పోగొట్టును గుణమిచ్చు కున్న సామ్మువానము. వెల డబ్బీ 0—4—0
చర్మరంజని డిపో., (రిజిస్టర్డు)
ట్రంకురోడ్డు - నెల్లూరు.

SALE! SALE! SALE! Reduced Sale Price Rs. 3-12-0

జెంట్స్ లివర్ రిష్టువాచ్ నెం. 44





పూర్వపుధర రు. 8. ఇప్పటిధర రు. 3-12-0. స్విడ్జర్లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినది. ఒక్కనిమిషమైనను తేడా లేక కాలం సరిగా చూపును. ఇండియా అంతటను అనేకులు యీమాదిరి గడియారములు అమ్మిరి యుంటిమి. కాని యింతతక్కువ ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44 రు 3-12-0. 3 సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

Western Swiss Watch Co,
Direct Importers POST BOX No. 68 MADRAS.

* సినిమా లోకం *

ప్రపంచ రంగం

3 కోట్ల 60 లక్షల ఉత్తరాలు.

హాలీవుడ్ నటీమణులకు సంవత్సరానికి 3 కోట్ల 60 లక్షల ఉత్తరాలు వస్తున్నవట.

దీనికి పోస్టేజి క్రింద రు 30 లక్షలు, స్టేషనరీ క్రింద 20 లక్షలు ఖర్చు అవుతున్నట్లు లెక్కలు తేల్చారు.

★

కనకబాల.

సుప్రసిద్ధనటి కనకబాల గతివారం వివాహమాడింది. ఔను! వివాహంతో నటీమణుల గౌరవం ఇనుమడిస్తుంది.

★

నిషేధం.

హిందూస్థాన్ హమారా అనే హిందీ చిత్రాన్ని పంజాబులో నిషేధించాడట మంత్రి సర్ సికందర్ హయ్యాత్ ఖాన్. ఇది గూడా ప్రజాప్రతినిధి ప్రభుత్వం అనిపించుకొంటుందా?

★

తారల పేర్లతో మోసం.

లాహోరులో ఒక తె రు 18 లు దొంగిలించిందట. అరెస్టుచేసి ఆమె పేరడిగితే "కరశీక" అనే సుప్రసిద్ధ సినిమాతార పేరుచెప్పి మోసగించిందట.

★

ఒక ఉర్దుజర్నలిస్టు సినిమాపత్రికలో ఫిల్ము పరిశ్రమనుగూర్చి "అనిస్ భాటాన్" అనే సుప్రసిద్ధ సినిమానటి పేరుతో వ్రాసేవాడట. పాఠకులు ఆమె పేరుతో మోసపొయ్యేవారు.

★

మన తెలుగువారుగూడా "కాంచనమాల" "శాంతాఆప్టే" వ్రాసినట్టు కొన్ని వ్యాసాలు వ్రాశారు. అవీగూడా ఆ లెక్కలోనివేనట.

★

"ఫిల్ముజీవితం" అనే నవల సినిమానటి 'విమల కుమారి' వ్రాసినట్లు ప్రకటించాడట ఒక హిందీ రచయిత.

★

మన తెనుగువారుగూడా కొన్ని కథల సంపుటికి ఒక ఆంధ్రతార పేరు పెట్టారట. పుస్తకం కొని చదివి కొందరు యువకులు తెల్లబోయినారట — పాపం!

ముమ్ముందు సినిమానటీమణుల పేరుతో ప్రపంచం ఏ విధంగా మోసపోతుందో చూస్తుండండి కళ్లుతెరుచుకొని.

★

వాహిని.

మన ఆంధ్రఫిలిం కంపెనీలలో వాహినీవారి కృషే అన్నివిధాల ప్రోత్సాహకరంగా ఉంది. ఇందుకువారు వెనక తీసిన చిత్రాలే కారణం.

ఇహ తీయబోయే చిత్రాలలో మొదటిది దేవత (లేక) వాగ్దానముగా ఉంటుంది, దీన్ని బి. యన్. రెడ్డిగారున్నూ, ద్వితీయచిత్రం "పోతన"ను కె. వి. రెడ్డిగారున్నూ, తృతీయ తమిళ చిత్రాన్ని సుప్రసిద్ధ టెక్నిషియన్సు రామనాథ్, శేఖర్, గార్లున్నూ డైరెక్టుచేస్తారట. ప్రథమచిత్రం నవంబరులోనే ప్రారంభిస్తారు. ఆంధ్రుల అభిమానాన్ని చూరగొన్న నాగయ్య - మాలతి ఇందులో తప్పక నటిస్తారు.

★

కాంచనమాల.

జమ్నా పిక్చర్సువారు కాంచనమాలతో 4 సం॥ కంట్రాక్టు మాట్లాడుతున్నారట. ధర 1½ లక్షలో ఉంది. వివరాలు తెలియలేదు.

ఈ కారణంతో కిశోరావారి రేటుగూడ 17½ వేలనుండి 20 వేలకు పెరిగించనీగూడ రామరు.

★

రేణుకా ఫిలిమ్సు.

నాగయ్యగారి కృషిమూలాన ఏర్పడ్డ కంపెనీ పేరు "రేణుకా ఫిలిమ్సు" అట. ఇదే దువ్వూరు నారాయణరెడ్డిగారి స్వంత కంపెని. రెడ్డిగారు దేశకాలపాత్రలను, అంతర్జాతీయ పరిస్థితులను పర్యాలోకిస్తున్నాడు. ఆయన ఏదీగాని ఆలోచించి చేస్తాడు గాని, చేసి ఆలోచించడు. 4 దినాలు ఆలస్యమైన ఘట్టిపునాది వేస్తాడు.

★

కిశోరా.

కిశోరావారికి సంగీతదర్శకుడు హీరాబాయి దర్శకుడైన భీమవరపు నరసింహారావుగారట.

★

సారథివారి చిత్రం.

?

★

విశ్వమోహిని.

వై. వి. రావుగారు కలకత్తానుండి 27 తేది వచ్చారు. విశ్వమోహిని వివాహలగ్నం 9 తేది చూచుకొని తిరుగా కలకత్తా వెళ్లారు.

విశ్వమోహిని కథ చాలా ఆకర్షణీయంగా ఉంది. ఇహ చిత్రం బాగుండదా?

★

శశాంకం.

తారాశశాంకం డిసెంబరుకు రెడీ!

★

కన్నాంబ.

కన్నాంబగారి రాజరాజేశ్వరి కథాకార్యాన పూర్తి అయింది. ప్రారంభోత్సవ లగ్నమే ఇప్పుడు అన్వేషించేది.

★

ఇండియాతో స్నేహం ముఖ్యావసరం

బ్రిటిషు రచయితల అభిప్రాయాలు.

లండనులో ప్రచురించబడే 'పీపిలు' అనే పత్రికలోనూ, లేబరుపార్టీ పత్రికయగు డైలీ హెరాల్డులోనూ, హేనముస్వ్యాఫరు, మారిసు బెన్సుగార్లు ఇండియా సమస్యపై తమ అభిప్రాయాలను ప్రకటిస్తూ, బ్రిటిషు ప్రభుత్వానికి యీ విధంగా హెచ్చరిక చేసినారు.

ఇండియా దేశంపట్ల బ్రిటను గొప్ప ఔదార్యముతో ప్రవర్తించవలెను. కోట్లజనం గలిగిన గొప్పదేశం యిండియా. వాళ్లు ఏ రీతో స్థితిలో వున్న యుద్ధరంగానికైనా పోయి, పోరాడగల స్థితిలో నున్నారు

వాళ్లతరఫున కాంగ్రెసుసంస్థ కోరేదేమిటి? స్వాతంత్ర్య రక్షణకోసం యిండియా పోట్లాడే ముందుగా, ఆ స్వాతంత్ర్యం తనకు తప్పకుండా వున్నదని విశ్వాసం వుండవద్దా?...

1917 లో పూర్ణస్వరాజ్యం కావాలని కాంగ్రెసు తీర్మానించినది. 1919 లో డొమినియను ప్రతిపత్తి ఇండియాకు యివ్వబడునని బ్రిటిషు ప్రభుత్వంచే ప్రకటింపబడినది. అది యివ్వేది ఎప్పుడు, ఏవిధంగా అనేమాట ఇంతవరకు స్పష్టంగా లేదు....

ఇప్పుడు మళ్లీ ఇండియా రాజ్యాంగాన్ని ఇండియా ప్రజలే నిర్ణయించుకునే హక్కును బ్రిటిషు ప్రభుత్వం అంగీకరించినట్లుగా ప్రకటించినది. కాని ఎప్పుడు, ఎట్లా అవని జరిగేది అనే విషయం ఇంకా నిర్ణయం గాలేదు....

ఇండియా కార్యదర్శి ఇండియాలోనే జన్మించినవాడు. టోరీ పార్టీవాడైనప్పటికీ, ఆధునిక దృక్పథం కలవాడీతడు ఇండియాకువెళ్లి కాంగ్రెసు నాయకులతో సంప్రతించి సమస్యను పరిష్కరించడానికి అతనికంటె తగినవారు మరెవ్వరున్నారు? వెను వెంటనే, ఆ కార్యసాధనకు ఆమెరీ ఎందుకు పూనుకోరాదు?

చిత్తూరుజిల్లా కాంగ్రెసు సోషలిసుపార్టీ

చిత్తూరుజిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ జెనరల్ బాడీ మీటింగు చిత్తూరునందు 21, 22 తారీఖులలో ప్రధానకార్యదర్శి, కాంమ్రేడ్ యస్. నారాయణగారధ్యక్షతనసమావేశమయినది. అన్ని ప్రాంతములనుండి సభ్యులు హాజరయి చర్చించి యీక్రింది తీర్మానములు చేయబడినవి.

కామ్రేడ్ యల్. సుందరరాజయ్యగారు కరకంబాడి పోలీసు దౌర్జన్యమును గురించి విచారించి సరియైన రిపోర్టు తయారు చేసి కమిటీ కిచ్చుటకు, అధికారులకు తెలియజేయుటానికి యీసభవారు అధికారమిస్తున్నారు.

మదనపల్లితాలూకాలో 26 తేది ఆ తాలూకా ఆకలి రైతుదండు యాత్రలు మాదిరిగా అన్ని తాలూకాలలోను, జిల్లాఅంతటను క్రమముగా జరుపుటకు తీర్మానించడమైనది.

రాజకీయ ఖైదీలు - డెటిన్యూలకు అలవెన్సులు ఆపడంచాలా అన్యాయమని ప్రభుత్వ చర్యను నిరసిస్తూ తిరుగ అందరికి అలవెన్సుల యివ్వవలసినదిగనూ, వేలూరు సెంట్రల్ జెయిల్లో రాజకీయ ఖైదీలను అన్యాయంగా కొట్టడము గురించి ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ యింకా మరికొన్ని తీర్మానములు చేయబడెను.

యస్. నారాయణ,
ప్రధానకార్యదర్శి.

కాంగ్రెస్ సభ్యత్వం.

గడువు నవంబరు తే 20 ది.

కాంగ్రెసు సభ్యులుగా చేరడానికి అక్టోబరు తే 30 ది ఆఖరుదినముగా ఇదివరకు నిర్ణయింపబడి యుండినది. ఇప్పుడు మళ్లీ నవంబరు 20 వ తారీఖు దాకా గడువుతేదీ పొడిగించబడినది.

మావద్ద దొరకును

మావద్ద 24 **N. P. H.** బ్రిటానియా బాయిలరు, 12 × 24 **K. Class** యింజను, మిల్లు సామానులు ఉన్నవి. మొదటి రెండు వురువులు మార్షల్ కంపెనీవారివి.

వివరాలకు

యస్. వరదరాజులనాయుడు,
ఉస్మాన్ సాహెబ్ పేట, నెల్లూరు.

ప్రకటన.

యిందువలన సకలమైనవారికి తెలియచేయడమేమనగా:—

నెల్లూరుతాలూకా పిడూరుమజరా లక్ష్మీనృసింహాపురం గ్రామకాపురస్థులు (1) బ్రహ్మదేవం పద్మాకమ్మ, (2) దండిగుంట సుబ్బరామానాయుడు అను వీరలు నాపేరటికి 31_8_40 తేదీన పిడూరు గ్రామసర్వే నె 448/B రు యె 5_8 ట్లలో పడమటిప్రక్క యె 1_92 ట్లు మాగాణీ భూమిని విక్రయం లెటరుద్వారా విక్రయం తీర్మానించుకొని అడ్వాన్సుగా రూ 50_0_0 లు తీసుకొని ఆదినమే సదరు భూమిని నాస్వాధీనం చేసియున్నారు. సదరు విక్రయంలెటరు ఆదినమే వ్రాయించి యిచ్చివున్నారు. ఆ లెటరు మేరకు తే 15_10_40 దీకి పూర్వం నేను క్రయధనం పూర్వ తీసుకొనివచ్చి వారలను పైకంతీసుకొని సరిఅయిన స్టాంపుమీద విక్రయం వ్రాయించి రిజిష్టరు చేయించి యివ్వమని అడుగగా యిదిగో అదిగోనని కాలయాపన చేయుచూ పయికం తీసుకొనక విక్రయం రిజిష్టరు చేయించియివ్వక కాలయాపన చేయుచూ వచ్చినారు. వీరలు నాకు ముఖ్య బంధువులు అయినందున వారుచేసిన కాలయాపనకు ఓర్చుకొని విక్రయం చేస్తారని నమ్మి వుండినాను. ప్రస్తుతములో వారు దురాలోచించు దురాలోచనలు నాకు తెలియుటలో సదరు భూమిని మరియొకరికి విక్రయించదలచినట్లు తెలియుచున్నది. యీసంగతులు నాకు తెలిసినతర్వాత యీమోసలయిన సంగతులలోటి నా నష్టమును కనపరచుచూ తే 17_10_40 ది పక రిజిష్టరు నోటీసు వ్రాయించి పంపియున్నాను. దానిని వారు తీసుకొనక నాకు వాపసు పంపినారు. నేను విక్రయం లెటరు ప్రకారం నావిధిని నేను నెరవేర్చుకున్నాను. దానిని వారే భంగపరచినారుగాన యీభూములను నావిక్రయ లెటరుకు విరుద్ధముగా వారు యితరులకు విక్రయించుటకుగాని మరి యితర పరాధీనములు చేయుటకుగాని వారికి హక్కు లేదు. అట్లు విక్రయం వగైరాలు చేయించుకొను వారుకూడా యెట్టి హక్కులును పొందజాలరు. యితరులు యెవ్వరున్నూ వారివలన విక్రయములు వగైరాకార్యములు జరిగించకూడదనిన్ని యిందుమూలమున తెలియచేయడమైనది.

ఇట్లు
పోజిలి రఘురామమ్మ,
కాకితల్పాను,
నెల్లూరు తాలూకా.

మట్టెంపాడు బీడు అంటే సుప్రసిద్ధమైనది. బాగా గడ్డిబట్టేది. 3 మాసాలు బాగా మేత ఉంటుంది. నవంబరు నుండి జనవరి వరకు మేపు కొనుటకు వసతిగా ఉండును—

షుమారు వెరాల వీస్తీయున్నది. కొంతగాని

మట్టెంపాడు బీడు మేతకు యివ్వబడును-

యిష్ట యుక్తము కలిగి అంతాగాని ఇవ్వబడును.

ఈబీడు పొదలకూరురోడ్డు 11-వ మైలులో రోడ్డుకు దక్షిణంగాఉంది. ప్రయాణానికి మోటారుబస్‌ల సౌకర్యంగద్దు.

వివరాలు యీ క్రిందివారివల్ల తెలుసుకొనవచ్చును.

ఇన్‌కంటాక్సుఆఫీసు ఎదుట,
పొగతోట, నెల్లూరు.

—బంధువుల నరసింహమూర్తి.
బి. ఏ., బి. యల్.



సర్వాంగ సుందర చిత్రం అంటే ?

డైరెక్షన్, మ్యూజిక్ అభినయం
కథ అన్నీ చక్కగా ఉండాలి-
ఈ కాంబిడ్డతో

విశ్వ మోహినిని

చూడండి!

డైరెక్షన్:

సుప్రసిద్ధ చిత్రములు తయారుచేసి, మల్లీపెల్లిలో మీ మన్ననలు పొందిన వై. వి. రావు చేతికింద సాగింది—

అభినయం

సహజాభినయానికి పేరుపొందిన లలిత, వై. వి. రావు, నాగయ్య, దొరస్వామి, రంగస్వామి, రాజరత్నం, మొదలయినవారు అభినయించారు—

సంగీతం

రామచంద్రరావుగారి నైపుణ్యము, పెద్ద అండగా పెట్టుకొని అమృతధారలు ఒలికింపగల రాజరత్నం, లలితాదేవి, నాగయ్యలు వున్నారు—

వర్తన

ప్రాచ్యనర్తనంలో సిద్ధహస్తు లనిపించుకున్న శ్రీనివాసులుకర్ణి బి. ఏ., లలితాదేవి, యిద్దరూ నర్తించారు—

కథ

కథ అధునాతనమైనది. ప్రేమ హాస్యం వీటికి ప్రాధాన్యతను యిచ్చే అనేక రసమయ ఘట్టాలతో నిండివుంది—

★

ఇక దీని ప్రాశస్త్యాన్ని గురించి మీరే ఊహించుకొని నవంబరు 9 న సుస్వాగతము యివ్వగలరు.

★

విడుదల కేంద్రాలు

మద్రాసు	పారగన్ టాకీస్
బెజవాడ	మారుతి సినిమా
విశాఖపట్నం	పూర్ణా థియేటర్
కాకినాడ	సినిమా మెజిస్టిక్
బందరు	మినర్వా టాకీస్
గుంటూరు	సరస్వతీ టాకీస్
తెనాలి	వెంకటేశ్వర టాకీస్
బెంగుళూరు	సాగర్ టాకీస్
సికింద్రాబాదు	రాజేశ్వరీ టాకీస్
నెల్లూరు	న్యూలాకీ పిక్చర్ పాలెస్
రాజమండ్రి	కృష్ణా పిక్చర్ పాలెస్

వివరాలకు : శ్రీ జగదీశ్ ఫిలిమ్స్, 11, ఆరమ్ముదాలు రోడ్డు, కీల్‌పాక్, మద్రాసు.

Printer, Publisher, and Editor: N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Dandavari St. Nellore,